PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

**మంచిమాట**

ధనాన్ని చూసి దరిచేరే బంధువులు, అందాన్ని చూసి కలిగే ప్రేమ, అవసరం కోసం కలుపుకునే స్నేహం... ఎన్నటికీ శాశ్వతం కావు.

విజయవాడ, హైదరాబాద్ ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు సంపుటి : 01 సంచిక : 86 గురువారం , జూలై 02 , 2026 , పేజీలు - 8 వెల : 3 /-




## ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకెళ్లాలి
- కేంద్రీయ వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి పిలుపు

**అనంతపురం, జూలై 01:** ఏఐ, డేటా సైన్స్ వంటి సాంకేతికతలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేసి ప్రసంగించారు. ఎన్నో కలలతో వర్సిటీలోకి విద్యార్థులు అడుగు పెడతారు. భవిష్యత్తు కోసం నూతనోత్సాహంతో విద్యార్థులు తయారవుతారు. వర్సిటీలో కష్టపడినట్లే భవిష్యత్తులోనూ ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలని సూచించారు. సమాజంలో మీవంతు పాత్ర పోషించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మిగతా2లో...

### రాష్ట్రాభివృద్ధితో తెలుగువారిని అందలం ఎక్కించటమే

# కూటమి లక్ష్యం

- రాష్ట్రంలో ప్రజాభీష్టం ప్రకారమే కూటమి ప్రజా ప్రభుత్వ పాలన
- పొదుపులో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శం
- నేరస్థులకు వంతపాడే రాజకీయ పార్టీలు మనకెందుకు..?
- సైకో సహకారంతోనే గొడ్డలి పార్టీ నేతల మాటలు, చేతలు
- మావిగన్ అన్న వ్యక్తులు రాజధానికి రౌడీల్లా దండయాత్రలు
- పున్నపువారిపల్లెలో పేదలసేవలో కార్యక్రమంలో చంద్రబాబు



**నెల్లూరు, జూలై 01:** రాష్ట్రాభివృద్ధితో పాటు తెలుగువారిని అందలం ఎక్కించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాభీష్టం మేరకే సుపరిపాలన అందిస్తున్నామని వివరించారు. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం పున్నపువారి పాలెంలో బుధవారం పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజా వేదిక సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... 'ప్రజలు చూపిస్తున్న అభిమానంతో పడుతున్న కష్టాన్ని మర్చిపోతున్నాం. గత పాలకులు నెల్లూరు జిల్లాను అశాస్త్రీయంగా విభజించారు. గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చి మిగతా2లో...



### ఆప్యాయంగా పలకరిస్తూ

## పెన్షన్లు అందచేత

- పేదలకు పెన్షన్ల పంపిణీ చేసిన హోంమంత్రి అనిత

**అనకాపల్లి, జూలై 01:** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కొనసాగుతోంది. ఆయా నియోజకవర్గాల్లో లబ్ధిదారులకు మంత్రులు, అధికారులు పెన్షన్లను పంపిణీ చేస్తున్నారు. ఇందులో మిగతా2లో...

### ప్రకృతితో కూడిన

# అభివృద్ధే శాశ్వతం

- కాంక్రీట్ జంగిల్ మధ్య 'గ్రీన్ లంగ్స్'గా నగర వనాలు
- రూ. 36 కోట్ల వ్యయంతో 18 నగర వనాల అభివృద్ధి
- వినోదం, ఆరోగ్యం ఒకే చోట ఉండేలా ప్రత్యేక సౌకర్యాలు
- రాష్ట్ర వ్యాప్తంగా 18 నగర వనాలను వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్



**అమరావతి, జూలై 01:** 'ఏ దేశమైతే ప్రకృతితో కలిసి ఎదుగుతుందో, ఆ దేశం ఎప్పటికీ నిలిచి ఉంటుంది. ప్రకృ తితో పాటు సాధించే అభివృద్ధే శాశ్వతంగా ఉంటుంది' అని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ మిగతా2లో...



## న్యాయవాదులకు అండగా ప్రొటెక్షన్ యాక్ట్: లోకేశ్

**అమరావతి, జూలై 01:** రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేకంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో 'యువగళం' హామీ అమలు దిశగా మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు మిగతా2లో...

### ఎపిలో చట్టాలకు

# చెల్లుచీటీ

- గతంలో అభివృద్ధిపై చర్చ జరిగేది
- బాబు పాలనలో రెడ్‌బుక్ లాకప్ మరణలపై చర్చ
- ప్రశ్నించే వారి గొంతులు నొక్కుతున్న ప్రభుత్వం
- సాయికృష్ణను హింసించి హత్య చేసి, మాయం చేసినా దిక్కేది
- మీడియా సమావేశంలో ప్రభుత్వంపై మండిపడ్డ వైఎస్ జగన్



**అమరావతి, జూలై 01:** ఆంధ్రప్రదేశ్‌లో చట్టవ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. గతంలో రాష్ట్ర అభివృద్ధిపై చర్చ జరిగేదని, ఇప్పుడు మాత్రం రెడ్‌బుక్ రాజ్యాంగం, పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న లాకప్ మరణాలపై చర్చ జరుగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వాన్ని మిగతా2లో...



## రైతులపై జగన్‌కు చిత్తశుద్ధి లేదు

- మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, జూలై 01:-** మాజీ ముఖ్యమంత్రి జగన్ రైతుల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, అధికారంలో ఉన్న ఐదేళ్లలో రైతులకు చేసిందేమీ లేక ఇప్పుడు విమర్శలు చేయడం విడ్డూరమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, పొగాకు కొనుగోలు, ఈ-పంట నమోదు, ఇన్‌పుట్ సబ్సిడీ, అన్నదాత మిగతా2లో...

### పరిపాలన చేతగాక

# తుగ్లక్ నిర్ణయాలు

- అమరావతిని కాదని మావిగన్ పేరుతో డ్రామాలు
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కందుల దుర్గేశ్



**కాకినాడ, జూలై 01:** అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పేరిట మూడుముక్కలాట ఆడిన జగన్ ఇప్పుడు 'మావిగన్' పేరిట కొత్త నాటకానికి తెరలేపడం హాస్యాస్పదమని ఏపీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజధాని మార్పు, 2029 ఎన్నికలపై జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాజధాని ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం, భవిష్యత్తు. నాడు అసెంబ్లీలో అమరావతికి జైకొట్టి, సీఎం అయ్యాక మూడు ముక్కలాట ఆడారు. ఇప్పుడు 'మావిగన్' అంటూ కొత్త ప్రతిపాదన తెరపైకి తెస్తున్నారు. అసలు మీ మాట మీద మీకు నమ్మకముందా జగన్? రాజధాని అంటే మీ ఇంట్లో క్యాలెండర్ కాదు.. ఇష్టం వచ్చినట్టు మార్చడానికి. రాజధాని రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. అది స్థిరంగా ఉంటేనే పెట్టుబడులు, మిగతా2లో...

# రాష్ట్రాభివృద్ధితో తెలుగువారిని అందలం ఎక్కించటమే కూటమి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నెరవేర్చాం. సైదాపురం, కలవాయి మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో కలిపాం. ప్రజల అభీష్టం ప్రకారమే పరిపాలన జరగాలి. పెత్తందారీ వ్యవస్థకు చోటు లేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఆశాస్త్రీయంగా జరిగినల్లాల విభజనను సవరించాం. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగు నింపాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నాం. సామాజిక బాధ్యతగానే ప్రతీ నెలా 1వ తేదీన కనీస అవసరాలు తీర్చుకోలేని ఆపన్నులకు పెన్షన్ అందిస్తున్నాం. వృద్దాప్య, వితంతు, దివ్యాంగులు సహా 28 కేటగిరీల లబ్దిదారులకు పెన్షన్లు అందిస్తూ వారిని ఆదుకుంటున్నాం. పేదల జీవన ప్రమాణాలను పెంచాలనే లక్ష్యంతో పీ4 కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నాం. ఇప్పటి వరకూ రూ.68,598 కోట్ల మేర పెన్షన్ల కింద కూటమి ప్రభుత్వం పంపిణీ చేసింది. ప్రతీ నెలా 62.20 లక్షల మందికి రూ.2,712 కోట్లు పెన్షన్లకు చెల్లిస్తున్నాం.' అని సీఎం అన్నారు. గడిచిన రెండేళ్ల ప్రయాణంలో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయటంతో పాటు వ్యవస్థలను గాడిలో పెట్టామని, సంక్షోభాలు, సమస్యలను దాటుకుని ప్రజలకు మేలు చేసేలా అనునిత్యం పనిచేస్తున్నామని అన్నారు. 'గత పాలకులు ఐదేళ్ల పాటు విధ్వంసం చేశారు... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రెండేళ్ల లోనే అన్ని పనులూ చేసేశామని మేం చెప్పటం లేదు. కానీ శుభారంభం చేశాం. గత అవినీతి పాలనను మార్చి రాష్ట్రంలో మళ్లీ సుపరిపాలన తీసుకువచ్చాం. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఆన్‌లైన్‌లో సేవలను అందిస్తూ ప్రజల చేతిలోకి పౌర సేవలను తీసుకువచ్చాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించగలుగుతున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో లాంటి వివిధ పథకాలను అమలు చేశాం. పేదల జీవన ప్రమాణాలు పెంచి వారికి అండగా నిలవాలనేది కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. సంపన్నులైన 10 శాతం మంది అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ4 కార్యక్రమం చేపట్టాం. ఆర్థిక అసమానతలు తొలగించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు నా జీవితాన్ని అంకితం చేశాను. లక్ష మందికి పైగా మార్గదర్శులు, 10 లక్షలకు మందికి పైగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని అన్ని విధాలా సహకారం అందిస్తున్నారు. మహిళలను పారిశ్రామిక, వ్యాపార వేత్తలుగా తయారు చేసేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంటప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. పొదుపు ఉద్యమంలో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అందుకే బ్యాంకులు కూడా డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు అందించేందుకు ముందుకు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. 'రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ఆకాంక్ష. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లుగా చేసి అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నాం. అభివృద్దిలో సంపద సృష్టిలో నెల్లూరు జిల్లా దేశంలోనే అగ్రగామి జిల్లాగా మారుతుంది. రామాయపట్నం పోర్టు, కృష్ణపట్నం పోర్టు, దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ వస్తున్నాయి. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ లక్ష కోట్లతో రిఫైనరీ పెడుతోంది. ఇఫ్కో కిసాన్ సెజ్ లో కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. ఇప్పటికే గూడూరు ప్రాంతంలో 27 మెగా పరిశ్రమలు వచ్చాయి. మెగా ఫర్నిచర్ పార్కు కూడా ఏర్పాటు కాబోతోంది. మన రాష్ట్రంలోనే ఉన్న శ్రీసిటీ దేశ పారిశ్రామిక ప్రాంతాలకు ఆదర్శం. గత పాలకుల వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడులు పారిపోయాయి. ఇప్పుడు కూటమిపై నమ్మకంతో పెట్టుబడి దారులు తిరిగి వస్తున్నారు. జాతీయ రహదారి కారిడార్లు, 4 లేన్ రైల్వే ట్రాక్ కూడా మన ప్రాంతం నుంచి వెళ్లేలా ప్రాజెక్టులు వస్తున్నాయి. అన్ని పోర్టులకూ రైల్వే లైన్లను అనుసంధానించి ఈ ప్రాంతాన్ని లాజిస్టిక్స్ కేంద్రంగా తయారు చేస్తాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. 'సాగునీటికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. 36 ప్రాజెక్టులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసేలా కేలండర్ విడుదల చేశాం. ఇప్పటికే సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.24 వేల కోట్లు ఖర్చు చేశాం. ఈ ప్రాంతానికి అత్యంత కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు ఇస్తాం. ఇంకా రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్ ఉండగానే గత పాలకుడు ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేశారు. డ్రామాల రాయుడికి నాటకాలు అడటమే పని. రూ.900 కోట్లు పునరావాసానికి నిధులు విడుదల చేస్తున్నాం. ఇప్పటికే నిర్వాసితులకు రూ.300 కోట్లు చెల్లింపులు చేశాం. త్వరలోనే మిగతా మొత్తాన్ని కూడా చెల్లిస్తాం. రూ.2,500 కోట్లతో వెలిగొండ మొదటి దశను పూర్తి చేసి ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కడప తదితర జిల్లాలకు నీళ్లిస్తాం. ఎల్ నినో ప్రభావం ప్రపంచ దేశాలపై తీవ్రంగా ఉంది. వర్షాలు బాగా తగ్గాయి. గత ఏడాది పడిన వర్షాలకు గోదావరి, కృష్ణా నదులు పొంగి పొర్లాయి. ఆ సమయంలోనే రిజర్వాయర్లను నింపాం. ఈ ఏడాది ఇప్పటికీ నదుల్లో ప్రవాహాలు రాలేదు. అయినా ప్రాజెక్టుల్లో 65 శాతం మేర నిల్వలు ఉన్నాయి. అందుకే భూమినే జలాశయంగా మార్చుకునేలా జల ధార లాంటి కార్యక్రమాలు చేపట్టాం. నదుల అనుసంధానం చేసేలా ప్రణాళికలు కూడా చేపట్టాలని ఆలోచన చేస్తున్నాం. గోదావరి–కావేరి నదుల అనుసంధానం చేస్తే దిగువ రాష్ట్రాలకూ నీరు ఇచ్చే పరిస్థితి ఉంటుంది' అని సీఎం అన్నారు.

# ప్రకృతితో కూడిన అభివృద్ధే శాశ్వతం

(మొదటి పేజీ తరువాయి)

శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మన వారసత్వం అనేది కేవలం మనం నిర్మించిన కట్టడాలు కాకూడదని, మనం కాపాడిన ప్రకృతి అయి ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కొత్తగా అభివృద్ధి చేసిన 18 నగర వనాలు, ఎకో పార్కులు, కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం ప్రాజెక్టులను బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. వర్చువల్ గా ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నగరాలు, పట్టణాలు శరవేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ నగర వనాలు పట్టణాలకు గ్రీన్ లంగ్స్ లాగా పని చేస్తూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. కేంద్ర ప్రభుత్వ 'నగర వన యోజన' నిధులతో పాటు స్థానిక నిధులను సమకూర్చుకుంటూ రూ. 36 కోట్ల భారీ వ్యయంతో ఈ ప్రాజెక్టును సిద్ధం చేశాం. ఒక్కో నగర వనాన్ని సుమారు 50 హెక్టార్ల విస్తీర్ణంలో, రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించాం. కొడూరు, కైలాసగిరి, మదనపల్లెలలో ప్రత్యేకంగా ఎర్రచందనం పరిరక్షణ పార్కులను ఏర్పాటు చేశాం. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయ జ్ఞానాన్ని చాటి చెప్పేలా, జీవవైవిధ్య పరిరక్షణే ధ్యేయంగా నక్షత్ర వనాలు, రాశి వనాలను అభివృద్ధి చేశాం. ఈ పార్కులు కేవలం పచ్చదనాన్ని ఇవ్వడమే కాకుండా, ప్రజల శారీరక, మానసిక ఉల్లాసానికి కేంద్రాలుగా నిలవనున్నాయి. ఇందులో పక్షుల ఆవాసాలు, బోటింగ్, కయాకింగ్ (చిన్న పడవలు నడపడం), ట్రెకింగ్ పాయింట్లు, యోగా కేంద్రాలు, ఓపెన్ జిమ్‌లు వంటి ఎన్నో ప్రత్యేక ఆకర్షణలను అందుబాటులోకి తీసుకొచ్చాం. కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న ఆధునిక నగరాలలో, అలసిన మనుషులకు ఈ నగర వనాలు ప్రకృతిలోని ప్రశాంతతను పరిచయం చేస్తాయి. ఇవి కేవలం నేటి అవసరాల కోసమే కాదు, రాబోయే తరాల కోసం మనం అందిస్తున్న పచ్చని వారసత్వం. ప్రతి ఒక్కరూ వీటిని కాపాడుకుంటూ, మరింత పచ్చని, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి' అని పిలుపు నిచ్చారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ "నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న నగర వనాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించాను. పచ్చదనం, ప్రశాంతతో పాటు ఏర్పాటు చేసిన అత్యాధునిక వసతులు కుటుంబంతో కలిసి సమయం గడపడానికి ఎంతో అద్భుతంగా ఉన్నాయి. నగర వనానికి సమీపంలోనే ఉన్న గుట్టను, దానిపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఈ పార్కుతో అనుసంధానం చేస్తే బాగుంటుంది. పార్కును, గుట్టను కలిపి ట్రెకింగ్ పాయింట్ గా అభివృద్ధి చేస్తే, అది నగరవాసులకు ఒక సరికొత్త ఆధ్యాత్మిక, సాహస పర్యాటక అనుభూతిని అందిస్తుంద"న్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, గౌతు శిరీష, డా. బి.వి.జయనాగేశ్వర రెడ్డి, డా.పార్థసారధి, మహమ్మద్ షాజహాన్ బాషా, అటవీ పర్యావరణశాఖల ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లిఖార్జునరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎన్. నాగేశ్వరరావు, ఐ.టి. అడ్వైజర్ పి. నాగేశ్వరరావు, డి.సి.ఎఫ్. ఎ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో చట్టాలకు చెల్లుచీటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించిన వారి గొంతులు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని విభేదించే స్వరాలను అణచివేస్తున్నారని జగన్ ఆరోపించారు. విజయవాడ సాయికృష్ణ కేసు, క్రాంతికుమార్ ఆత్మహత్య, కర్నూలు గంగమ్మ ఘటన వంటి సంఘటనలు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు. సాయికృష్ణ కేసును ప్రస్తావిస్తూ, కస్టడీలో ఒక వ్యక్తిని హింసించి హత్య చేసి, ఆధారాలను మాయం చేశారని ఆరోపించారు. కుటుంబ సభ్యులకు కనీసం అస్థికలు కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ ఘటనపై దేశవ్యా ప్తంగా ఆందోళన వ్యక్తమైన తర్వాత ప్రభుత్వం వైఖరి మార్చుకుందని, తొలుత బాధితుడిని రౌడీషీటర్‌గా చిత్రీకరించి, తర్వాత కుటుంబాన్ని పిలిచి న్యాయం చేస్తామని చెప్పడం విరుద్ధ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం అమలు కావడం లేదని, బాధితులకు మద్దతు తెలిపిన వారిపైనా విమర్శలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ చర్యలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడ సాయికృష్ణ కేసులో పోలీసు ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులను మాత్రమే బాధ్యులుగా చూపిస్తూ అసలు విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. సాయికృష్ణ రిమాండ్ రిపోర్ట్‌ను పరిశీలిస్తే పై అధికారులను ఎలా కాపాడుతున్నారో స్పష్టంగా అర్థమవుతుందని ఆయన అన్నారు. సాయికృష్ణను మార్కాపురం నుంచి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి కృష్ణలంక పోలీసులకు అప్పగించారని, దీనికి సంబంధించిన అక్‌నాలెడ్జ్‌మెంట్ కూడా ఉందని జగన్ పేర్కొన్నారు. సాయికృష్ణ తల్లి, బంధువులు సీపీ, డీజీపీకి ఫిర్యాదులు చేసినా స్పందించలేదని, రాష్ట్రంలో వ్యవస్థలు పూర్తిగా కుప్పకూలిపోయాయని ఆరోపించా రు. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ విషయంలోనూ అనేక సందేహాలు ఉన్నాయని జగన్ అన్నారు. ఒక రిమాండ్ రిపోర్ట్‌లో నెల రోజుల ఫుటేజ్ లేదని, మరో రిపోర్ట్‌లో 18 నెలల ఫుటేజ్ అందుబాటులో లేదని పేర్కొనడం అనుమానాలకు తావిస్తోందన్నారు. క్లౌడ్ సర్వర్లలో డేటా అందుబాటులో ఉన్నప్పటికీ దానిని ఎందుకు సేకరించలేదని, కాల్ రికార్డులు ఎందుకు పరిశీలిం చలేదని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించిన జగన్, సాయికృష్ణ కేసుతో పాటు ఇతర ఘటనల్లోనూ పూర్తి స్థాయిలో విచారణ జరగాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థ, చట్ట అమలుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

# సాయికృష్ణ లాకప్ డెత్ కేసు

## - మరో ఇద్దరు కానిస్టేబుళ్లకు 14రోజుల రిమాండ్

**విజయవాడ, జూలై 01** సాయికృష్ణ లాకప్‌డెత్ కేసులో మరో ఇద్దరు పోలీసులను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. కేసులో నిందితులుగా ఉన్న కానిస్టేబుళ్లు బాబురావు, సాంబయ్యలను అదుపులోకి తీసుకున్న అధికారులు.. వారికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం జిల్లా కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా కోర్టుకు సిట్ అధికారులు.. రిమాండ్ రిపోర్ట్‌ను సమర్పించారు. ఇద్దరు కానిస్టేబుళ్లకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. వారిని అవనిగడ్డ జైలుకు తరలించాలంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. 'బాబురావు, సాంబయ్య సాక్ష్యాలను మాయం చేయడంలో కీలకంగా వ్యవహరించారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్లోని సీసీటీవీ హార్డ్ డిస్క్‌లను మార్చేశారు. వేరే హార్డ్ డిస్క్‌లను అమర్చి సాక్ష్యాలను ధ్వంసం చేశారు. సాయికృష్ణ మృతదేహం ఎక్కడుందో ఇప్పటికీ తెలియలేదు. అరెస్ట్ అయిన




నిందితులు విచారణకు సహకరించడం లేదు. దర్యాప్తును పక్కదారి పట్టిస్తున్నారు. పోలీసులు కావడంతో సాక్ష్యాలను ప్రభావతం చేసే అవకాశం ఉంది' అంటూ రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ అధికారులు పేర్కొన్నారు.

# ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

వికసిత్ భారత్ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ముఖ్యమైంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అని పేర్కొన్నారు.ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. వేల మంది విద్యార్థులున్నా.. తొలి బ్యాచ్‌కు ఒక గుర్తింపు ఉంటుందన్నారు. పతకాలు సాధించిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తు కలల సాకారానికి ఇదో వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తి దాయకమన్నారు.

# ఆప్యాయంగా పలకరింస్తూ పెన్షన్లు అందచేత

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో పాత పెద్దిరెడ్డి వారి వీధిలో హోం మంత్రి అనిత పెన్షన్లను పంపిణీ చేశారు. వర్షంలో కూడా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను లబ్దిదారులకు అందజేశారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాయకరావుపేట వార్డుల్లో పర్యటించిన అనిత.. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మామిడిపండ్లు అమ్మే పైడమ్మతో హోం మంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. ఆపై ఆమె వద్ద పండ్లను కొనుగోలు చేశారు. పాయకరావుపేటలో రోడ్డుపక్కన టిఫిన్ షాపు నిర్వాహకురాలిని పలకరించారు. అక్కడే స్థానిక నాయకులతో కలిసి అనిత గారెలు తిన్నారు. అనంతరం పాయకరావుపేటలో నూతన భవనాన్ని హోం మంత్రి అనిత ప్రారంభించారు.

# న్యాయవాదులకు అండగా ప్రొటెక్షన్ యాక్ట్: లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని న్యాయవాదుల ప్రతినిధులు మంత్రిను కలిసి విజ్ఞప్తి చేశారు. చట్టం రూపకల్పన, అమలు విధానంపై మంత్రి ఫరూక్‌తో లోకేశ్ చర్చించినట్లు సమాచారం.

# రైతులపై జగన్‌కు చిత్తశుద్ధి లేదు

(మొదటి పేజీ తరువాయి)

సుఖీభవ, పంట బీమా, ఆక్వా రంగం, తోతాపురి మామిడి కొనుగోలు, ఎరువుల పంపిణీ, డ్రిప్ ఇరిగేషన్ వంటి అన్ని రంగాల్లో గత ప్రభుత్వ లోపాలను సరిదిద్దుతూ రైతులకు మేలు చేసే చర్యలు చేపట్టిందన్నారు.పొగాకు కొనుగోలు కోసం రూ.273 కోట్లకు పైగా ఖర్చు చేశామని, ఈ–పంట నమోదులో గణనీయమైన పురోగతి సాధించామని, పంట నష్టాలకు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.

అలాగే అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేల సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.పంట బీమా బకాయిల చెల్లింపు, ఆక్వా రైతులకు ఊరట, తోతాపురి మామిడి రైతులకు మద్దతు, రైతులకు సకాలంలో ఎరువుల సరఫరా, డ్రిప్ ఇరిగేషన్ బలోపేతం వంటి చర్యలతో ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తోందన్నారు.అసత్య ప్రచారాలతో రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని జగన్‌కు సూచించిన మంత్రి అచ్చెన్నాయుడు, తన ఐదేళ్ల పాలనలో రైతులకు జరిగిన అన్యాయంపై ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# పరిపాలన చేతగాక తుగ్లక్ నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

యువతకు ఉద్యోగాలు వస్తాయి. పదే పదే రాజధానిని మార్చడమంటే పునాదులు తవ్విన ఇంటిని కూల్చేసి.. ప్రతి ఐదేళ్లకూ కొత్త చోట పునాది వేయడంలాంటి తుగ్లక్ చర్య. ఇన్నాళ్లూ న్యాయస్థానాలు తిరస్కరించినా.. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు అమరావతి వైపు స్పష్టమైన తీర్పు ఇచ్చినా ఇంకా అదే పాత పాట పాడుతుండటం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే. పరిపాలన చేతకాక, అభివృద్ధి శూన్యమై.. విపక్షంలోకి వచ్చాక కూడా పదే పదే 'రాజధాని' మంత్రాన్ని జపించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే. మీ తుగ్లక్ నిర్ణయాలతో వెనక్కి వెళ్లిన పెట్టుబడిదారులను ఇప్పుడు కూటమి ప్రభుత్వం మళ్లీ రప్పిస్తోంది. ప్రజలు ఐదేళ్లపాటు విపక్షంలో కూర్చోమని తీర్పు ఇస్తే.. బాధ్యతగల ప్రతిపక్షంగా ఉండటం మానేసి అప్పుడే 2029 ఎన్నికల యావలో బతుకుతున్నారు. ముందు ప్రజల్లో పోయిన నమ్మకాన్ని సంపాదించుకోండి. ఆ తర్వాత ఎన్నికల మాటచూద్దాం. కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజారంజక పాలన అందిస్తుంటే.. అప్పుడే రాజకీయాలు చేయడం మీ అజ్ఞానానికి నిదర్శనం. అధికారం పోయినా మీ అహంకారం పోలేదు. మీరు ఏ అజెండాతో ముందుకెళ్లినా మీ జెండా పీకేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇకనైనా మీ మొండి వైఖరి మార్చుకోవాలి' అని జగన్‌కు కందుల దుర్గేష్ హితవు పలికారు.

# సాయికృష్ణ ఘటనలో వెంటనే చర్యలు

**● విషయం దృష్టికి రాగానే సిఐని సస్పెండ్ చేశాం ● గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లతో రెచ్చిపోతున్న వైసిపి ● వైకాపా తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు**

**నెల్లూరు, జూలై 01** విజయవాడలో యువకుడి అదృశ్యం ఘటన నా దృష్టికి వస్తూనే సీఐను సస్పెండ్ చేశాం, చర్యలకు ఆదేశించాం అని సిఎం చంద్రబాబు అన్నారు. కానీ వైసీపీ నాయకులు కులాల మధ్య వివాదాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులతో విష ప్రచారం చేస్తున్నారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లతో ఆ పార్టీ నేతలు రెచ్చి పోతున్నారు. హోం మంత్రి అనిత మేకప్ పై ఆ పార్టీ నేతలు అసహ్యంగా, అవమానకరంగా మాట్లాడారు. మహిళా కమిషన్ ఈ అంశంపై గట్టిగా ప్రశ్నించినా ఆ పార్టీ నేతలు తమ వ్యాఖ్యల్ని సమర్థించుకుంటున్నారు. జగన్ సహకారం లేకపోతే ఆయన వెంట ఉన్న నేతలు విచ్చలవిడిగా మాట్లాడే పరిస్థితి ఉండదని అన్నారు. మా పార్టీలో ఈ తరహా మాట్లాడిన వారిని పార్టీ నుంచి బయటకు పంపించాం. మేం యజ్ఞంలా అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నేతలు రాక్షసుల్లా దానికి ఆటంకం కలిగిస్తున్నారు. నేరాలు చేసే పార్టీ, నేరస్తులను కాపాడే పార్టీ, నేరస్తులతో రాజకీయాలు చేసే పార్టీని ఇప్పుడే చూస్తున్నాం. అర్హత లేని వారిని అందలం ఎక్కిస్తే రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు సమస్యలు వస్తాయి. ఇలాంటి వ్యక్తులను జైల్లో పెట్టాలంటే ఒక్క నిముషం పని కానీ మేం ప్రతీ కార రాజకీయాలు చేయటం లేదు. మా దృష్టి అంతా రాష్ట్రం అభివృద్ధి కావాలని, తెలుగు వారిని అందలం ఎక్కించాలనే. రాష్ట్రంలో రౌడీయిజం చేయాలన్నదే వైసీపీ నేతల ఆలోచన. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్ అనే సంకల్పం ప్రజలు చేయాలని కోరుతున్నాను. ఎన్డీఏ అగైన్ అండ్ అగైన్ అన్నదే మన నినాదం కావాలి. అప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుంది. నేరస్తులకు వంతపాడటం, నేరాలు చేయటం రాజకీయ పార్టీలకు తగదు. ఇలాంటి పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గొడ్డలి పార్టీ తీవ్రవాదుల తరహాలో అందరినీ భయాందోళనలకు గురి చేస్తోంది. రోజుకో ఫేక్ న్యూస్, రోజుకో విన్యాసంతో గొడ్డలి పార్టీ కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోంది. గొడ్డలి పార్టీ రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చింది. మేం అధికారంలోకి వచ్చాక ఈగల్ టాస్క్ ఫోర్సు ద్వారా నియంత్రించాం. గత పాలకులు ప్రజల్ని బంధించి, భయపెట్టి మరీ సమావేశాలు పెట్టారు. కూటమి అధికారంలోకి వచ్చాకే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. రాష్ట్ర ప్రజలందరికీ అవసరమైన రాజధాని అమరావతి గొడ్డలి పార్టీకి అవసరం లేదు. అందుకే ఇంకా రాజధానిపై కుట్రలను కొనసాగిస్తూనే ఉన్నారు. ఇప్పుడు వేగంగా పనులు జరుగుతుంటే సహించలేకపోతున్నారు. గత పాలకుడు తీసుకున్న అస్తవ్యస్త నిర్ణయాలతో రాష్ట్రానికి రాజధానే లేకుండా పోయింది. మూడు రాజధానుల పేరిట గందరగోళ పరిచారు. ఎవరైనా పొరుగు రాష్ట్రాలకు వెళ్తే ఏపీకి మూడు రాజధానులా అని హేళనకు గురయ్యారు. పార్లమెంటులో శాశ్వత రాజధాని చట్టం చేస్తుంటే మావిగన్ అంటూ కొత్త ఆటలు మొదలు పెట్టారు. అమరావతి పరిరక్షణ కోసం అంటూ రౌడీలతో ఇప్పుడు దండయాత్ర చేస్తున్నారు. నిలకడలేని వ్యక్తులు రాజకీయ పార్టీ పెట్టి ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్నారు.

PRGI NO: APTEL/26/A1204

# ఉపాధి లక్ష్యం మారితేనే గ్రామాలకు మహర్దశ !

ఉపాధి హామీ పథకం పేరు మారింది. నింబంధనలు మార్చిన కేంద్రం ప్రభుత్వం వీబీజీరామ్‌జీ అంటే వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవిక మిషన్ పేరుతో కొత్త పథకాన్ని అమల్లోకి తీసుకుని వచ్చింది. పథకం పేరు మారినా పెద్దగా మారిందేమీ ఉండకపోవచ్చు. ఇందులో గతంలో కేంద్రం 90శాతం నిధులు, రాష్ట్రాలు పదిశాతం నిధులు భరించేవి. కానీ ఇప్పుడు కేంద్రం 60శాతం, రాష్ట్రాలు 40శాతం నిధులు భరించేలా మార్పులు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి ఉపాధి కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2006లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి శ్రీకారం చుట్టుంది. కూలీలకు ఉపాధి కల్పించే పథకంగా పేరు సంతరించుకున్న ఉపాధి హామీ పథకం ఇక వీబీజీరామ్‌జీ పేరుతో జులై1 నుంచి అమలు చేయనున్నారు. ఉపాధి హామీ పథకానికి కేంద్రం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులను సమకూర్చేవి. వీబీజీరామ్‌జీకి కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భరించనున్నాయి. ఈలెక్కన రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం అదనంగా నిధులు భరించాల్సి ఉంటుంది. ఉపాధి హామీ పథకం అమలుతో వలసలు తగ్గడంతో పాటు,గ్రామీణప్రాంత ప్రజలకు ఎంతోకొంత ప్రయోజనకరంగా మారింది. వీబీజీరామ్‌జీతో ఉపాధి కూలీలకు మేలు చేకూరనుంది. పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే, వేలకోట్లు ఖర్చు చేసినా గ్రామాల్లో పెద్దగా మార్పులు కానరాలేదు. ఈ పథకం పేరు మార్చిన పెద్దలు విధానలను పట్టించుకున్నట్లుగా లేదు. గ్రామాల్లో ఇప్పుడు వ్యవసాయ కూలీల కొరవ ఉంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు వెనక్కి పోయాయి. భూగర్భ జలాలు అడుగంటాయి. చెరువులు కుంటలు మాయం అవుతున్నాయి. పచ్చదనం పగటికలగా మారింది. పర్యావరణ విధ్వంసం యధావిధిగా సాగుతోంది. చెరువుల పునరుద్ధరణ సాగాలి. నాలాల పూడికతీతలు చేయాలి. వాననీటి సంరక్షణ పథకాలు చేపట్టాలి. ఈ క్రమంలో వీటన్నింటిని ఇందులో చేర్చి పక్కాగా కొత్త పథకం ద్వారా దేశ నిర్మాణం చేయగల గాలి. అప్పుడే వెచ్చించిన డబ్బులకు ప్రతిఫలం దక్కుతుంది. కేవలం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఏదో ఒక పనిచేయించామన్న రీతిలో పథకం సాగరాదు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు వేతనాలు ఆలస్యమయ్యేవి. ఒక్కోసారి నెలలు గడిచినా డబ్బులు జమయ్యేవి కావు. నూతన పథకంలో వేతనాలు ఆలస్యమైతే కూలీలకు పరిహారం చెల్లించనున్నారు. పనిచేసిన తరువాత 15 రోజుల్లో కూలీల బ్యాంకు ఖాతాల్లో వేతనం జమ చేయనున్నారు. అలస్యమైతే పరిహారం ఇవ్వనున్నారు. గతంలో కాకుండా ప్రతి కుటుంబానికి 125 రోజులు పని దినాలు కల్పించనున్నారు. వీబీజీరామ్‌జీ పథకాన్ని మూడుగా విభజించారు. పనుల్లో పారదర్శకత పెంచడడంతోపాటు అరు నెలలకోసారి సామాజిక తనిఖీలు చేయనున్నారు. వేతనాల చెల్లింపు వివరాలను బహిరంగంగా వెల్లడించ నున్నారు. ఫిర్యాదుల స్వీకరణకు సరికొత్త వ్యవస్థలను వినియోగంలోకి తీసుకురానున్నారు. కొత్త పథకంపై తెలంగాణ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఇటీవల కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలో జరిగిన భేటీలో మంత్రి సీతక్క తమ అభ్యంతరాలను తెలియచేసింది. కేంద్రం కూడా రాష్ట్రాల అభ్యంతరాలతో పాటు, పనుల నిర్వహణపై సూచనలు సలహాలు తీసుకుని ఉంటే బాగుంటుంది. ఎందుకంటే చేపట్టే పనులు గ్రామాల ఆర్థిక పరిస్థితిని మార్చగలిగేలా ఉండాలి. గ్రామాల్లో చెరువుల పూడికతీత, భవనాల నిర్మాణం, కాలువల నిర్మాణం, మొక్కల పెంపకం, కొతుల నిర్మూలన వంటి పనులన్నీ ఇందులోకి తీసుకుని రాగలిగితే మంచిది. ఇకపోతే వ్యవసాయంలో కూలీల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఈ కొత్త ఉపాధి పథకంలో అయినా ఈ సమస్యకు పరిష్కారం చూపగలగాలి. ఎల్‌నినో ప్రభావంతో ఈ యేడు వర్షాలు అంతంతమాత్రంగానే ఉండనున్నాయి. ఈసారి అనేక ప్రాంతాల్లో నైరుతి వర్షించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. జూన్



నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధులపై తీవ్ర ప్రభావం ఉండబోతోంది. దీంతో దేశవ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్యమవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఇలాంటి సందర్భాల్లో ఉపాధి పనులతో సమస్యలను ఎదుర్కొనేందుకు ఎదురీదాలి. గ్రామాల్లో నీటి వనరులను పెంచే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. మొక్కలను పెంచాలి. వ్యవసాయం కేవలం రైతు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యవసాయ కూలీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది. దీనికి విరుగుడుగా ప్రధానంగా భూగర్భ జాలాలను పెంచుకోవాలి. వాననీటిని ఒడిసిపట్టాలి. ఈ పనులకు అవసరమయ్యే కూలీలను ఉపాధి పథకం ద్వారా భర్తీ చేయగలగాలి. అప్పుడే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మార్గం చూపినవారం అవుతాం.

# ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు మరింత ఆలస్యం

### పెద్దగా ప్రభావం ఉండేలా కనిపించని పరిస్థితి

### వరి బదులు ఆరుతడి పంటలపై సిఎం రేవంత్ సూచనలు

**హైదరాబాద్,జూలై1:** నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. తాజాగా సిఎం రేవంత్ రెడ్డి కూడా ఇదే విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవడం లేదని, అందువల్ల రైతులు ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలని కోరారు. వరికి అసవరమైన నీరు లభించనప్పుడు, ఆరుతడి పంటలవైపు మళ్లాలని అన్నారు. దీంతో రైతులు కూడా ఈదిశగా ఆలోచన చేయాల్సి ఉంది. అదేపనిగా వరి పండించడం వల్ల కూడా రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. ఈ అవకాశాన్ని ఆసారగా తీసుకుని మార్పుకోసం ప్రయత్నిస్తే మంచిదే. ఎందుకంటే వర్షాలు పడతాయో లేదో తెలియడం లేదు. ఇప్పటి వరకు కురిసిన వర్షాలతో నారు వేసే పరిస్థితి లేదు. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సిఎం ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. వర్షాలు ఆలస్యమవడం, సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు కొత్తవి కావు. అయితే వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళిక,



శాస్త్రీయ వ్యవసాయం, సమర్థవంతమైన జల నిర్వహణ మరింత కీలకంగా మారాయి. ప్రభుత్వం, వాతావరణ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. రైతులకు సమయానుకూల సమాచారం, పంటలపై శాస్త్రీయ మార్గదర్శకాలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలు రాబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయి. ప్రకృతి సవాళ్లను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, వాటి ప్రభావాన్ని తగ్గించే ముందస్తు చర్యలు మాత్రం మన చేతుల్లోనే ఉన్నాయి. అందుకే ఆందోళన కంటే అప్రమత్తతకు, విమర్శల కంటే కార్యాచరణకు, నిరాశ కంటే ముందుచూపుకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయంగా కనిపిస్తోంది. అయితే రైతుల కోణంలో చూస్తే పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. గతంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు, కనీస మద్దతు ధర అమలులో ఎదురైన సమస్యలు రైతుల్లో సందేహాలను పెంచుతున్నాయి. వరికి ఉన్న మార్కెట్ భరోసా ఇతర పంటలకు లేదనే భావన రైతుల్లో కనిపిస్తోంది. ప్రకృతి ప్రభావంతో పాటు జల నిర్వహణ సామర్థ్యం, నీటి నిల్వల వినియోగం, సాగునీటి ప్రణాళికలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో చర్చకు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని మౌలిక వసతుల సమర్థ వినియోగం, రిజర్వాయర్ల నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలు కూడా చర్చలో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై సాంకేతిక, ఆర్థిక, పరిపాలనా కోణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితి ఒకవైపు వాతావరణ ప్రభావాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నీటి వనరుల దీర్ఘకాలిక నిర్వహణ ఎంత కీలకమో కూడా స్పష్టం చేస్తోంది.

# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగివున్న ట్రక్కును ఢీకొన్న బస్సు
- మంటలు చెలరేగడంతో ఏడుగురు సజీవ దహనం



**దౌసా,జూలై1:** రాజస్థాన్‌లో బుధవారం తెల్లవారు జామున ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. దౌసా జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు, నిలిపి ఉంచిన ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాల్లో మంటలు చెలరేగడంతో ఘటనా స్థలంలోనే ఏడుగురు ప్రయాణికులు సజీవదహనమయ్యారు. స్థానిక సమాచారం ప్రకారం.. బస్సు వేగంగా వెళ్తూ రోడ్డు పక్కన ఉన్న ట్రక్కును వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు క్షణాల వ్యవధిలోనే బస్సులో భారీగా మంటలు వ్యాపించాయి. ప్రయాణికులు నిద్రమత్తులో ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టాయి. ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. 22 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ౹÷ర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి అతివేగమే కారణమా లేక డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్ల జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# వీబీ-జీ-రామ్-జీ పథకానికి నేడు శ్రీకారం

### తిరుపతి జిల్లాలో ప్రారంభించనున్న మంత్రులు

### ముఖ్య అతిథులుగా సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాక

**తిరుపతి,జూలై1:** రాష్ట్రంలో మాత్రం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జూలై 2వ తేదీన పథకాన్ని తిరుపతిలో ప్రారంభించనున్నారు. అదేరోజు జిల్లాలో కొత్త పథకం అమలులోకి రానుంది.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.. బుధవారం నుంచి 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్, అజీవిక మిషన్ గ్రామీణ్ (వీబీ-జీ-రామ్-జీ)'గా మారింది. వలసలకు అడ్డుకట్ట వేస్తూ 2006లో కేంద్ర ప్రభుత్వం గ్రామీణులకు పనులు కల్పిస్తూ తీసుకొచ్చిన ఎంజీ ఎన్‌ఆర్ఈజీఎస్ మంగళవారంతో ముగిసింది. బుధవారం నుంచి వీబీ-జీ-రామ్-జీ అమల్లోకి వస్తున్నా.. గురువారం తిరుపతి జిల్లాలోని ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లె పంచాయతీ మంగంపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, కమలేష్ పశ్వాన్, పెమ్మసాని చంద్రశేఖర్ ఈ పథకాన్ని



లాంఛనంగా ప్రారంభించనున్నారు. కాగా, ప్రతి మండలం లోనూ ఒక పంచాయతీలో.. వీబీ-జీ-రామ్-జీ పథకాన్ని బుధవారం నుంచి అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)ద్వారా కొత్త పథకాన్ని కొనసాగించనున్నారు. ఇందుకోసం డ్వామా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. కాగా, ఇప్పటి వరకు కూలీలకు తప్పనిసరిగా వంద రోజుల ఉపాధి పనులు కల్పిస్తున్నారు. వీబీ-జీ-రామ్-జీ పథకంలో జాబ్ కార్డు కలిగి ఉండి ఉపాధి పనులకు వచ్చే ప్రతి కుటుంబానికి ఏటా 125 పనిదినాలు కల్పిస్తారు. రెండు వారాలకు ఒకసారి ఆన్‌లైన్ ద్వారా నగదు చెల్లిస్తారు.

ఒకవేళ చెల్లింపుల్లో జాప్యం జరిగితే, ప్రత్యేక పరిహారం చెల్లిస్తారు. ఆరు నెలలకు ఒక సారి సామాజిక తనిఖీలు నిర్వహిస్తారు. క్షేత్ర స్థాయిలోని లోపాలు ఎప్పటికప్పుడు సవరించడానికి కూలీల నుంచి ఫిర్యాదుల స్వీకరణ, త్వరతగతిన పరిష్కారం చేపట్టనున్నారు. పశువుల కొట్టాలు,

కంపోస్టు పిట్స్, అమృత్/మినీ అమృత్ సరోవర్లు, పశువులకు చెరువులు, పూడికతీత, పునరుద్ధరణ, చెక్‌డ్యాంల పూడికతీత, ఫీడర్లు, ఫీల్డ్ ఛానెళ్లు, తవ్విన చెరువులు, చేపల చెరువులు, పశు మేత అభివృద్ధి, ఇంకుడు కుంటలు, మేజిక్ కాలువలు, రీ బుష్ ఎ÷-లాంటేషన్, కొత్త చెక్ డ్యాంలు, ఎలాంటేషన్, నర్సరీలు, సీసీ రోడ్లు, అప్రోచ్ రోడ్లు, బీటీ రోడ్లు, ట్రెంచ్‌లు తదితర పనులు చేపట్టనున్నారు. ఈ పనులను చూస్తుంటే.. రైతులకు పాక్షికంగా మేలు చేసేలా ఉంది. నూతన సంస్కరణలతో వ్యవసాయరంగానికి, రైతాంగానికి పూర్తిగా ప్రయోజనం చేకూరనుంది.

# మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా చుట్టూ బిగుస్తున్న ఉచ్చు



**అయోధ్య:** రామాలయం విరాళాల స్వాహా కుంభకోణం కేసు దర్యాప్తులో రోజుకో కొత్త కోణం వెలుగులోకి వస్తోంది. ఈ కేసులో రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. అరెస్టయిన నిందితులను విచారిస్తున్న కొద్దీ ఈ కుంభకోణంలో అనిల్ మిశ్రా కీలక సూత్రధారి అని తెలుస్తోంది. మంగళవారం నిందితుడు అవినాష్ మిశ్రాను పోలీసులు ప్రశ్నించగా అనిల్ మిశ్రా పేరు పలుమార్లు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. నిందితులు సీసీటీవీలను ఏమార్చి విరాళాల సొమ్మును మొదట వాష్‌రూంలో దాచిపెట్టి తమకు అనువైన సమయంలో బయటకు తరలించారని తేలింది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) విచారణ పూర్తి చేయడానికి మరో 15 రోజుల గడువును పొడిగించారు. అనిల్ మిశ్రా సిఫార్సుతోనే ఉద్యోగాలుమరోవైపు ఈ కేసు విచారణను వేగవంతం చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం కీలక నిందితులను గుర్తించే దిశలో స్పష్టమైన పురోగతి సాధించింది. గత వారం రామాలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌తో పాటు ట్రస్టీ అనిల్ మిశ్రా తమ పదవులకు రాజీనామా చేయగా విరాళాల స్వాహా ఆరోపణల నేపథ్యంలో వీరిద్దరినీ సిట్ ఇప్పటికే విచారించింది. నిధుల స్వాహా వ్యవహారంలో మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా కీలక పాత్ర పోషించినట్లు తాజాగా బయటపడింది. రామ మందిరంలో ఉద్యోగుల నియామకంలోనూ అనిల్ మిశ్రా పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నట్లు తేలింది. రామమందిరంలో పనిచేస్తున్న చాలా మంది ఉద్యోగులు అనిల్ మిశ్రా సిఫార్సుల మేరకే విధుల్లో చేరినట్లు దర్యాప్తులో గుర్తించారు. బంధువులు సహా కనీసం 125 మంది అనిల్ మిశ్రా సిఫార్సుతోనే ఉద్యోగాలు పొందారని సమాచారం. ఉద్యోగాల కోసం అనిల్ మిశ్రా కమీషన్లు తీసుకున్నారనే ఆరోపణలపైనా సిట్ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో అనిల్ మిశ్రాకు సంబంధించిన పలు ఆస్తుల వివరాలను దర్యాప్తు అధికారులు గుర్తించారు. ట్రస్టీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన ఆస్తులు ఎంత మేర పెరిగాయనే అంశంపై సిట్ ఆరా తీస్తోంది. విరాళాల లెక్కింపు గది తాళాలు టిన్నూ వద్దేరామాలయ విరాళాల స్వాహా వ్యవహారంలో ఇప్పటివరకూ 8 మందిని ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్ట్ చేసింది. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నగదు కాజేస్తూ వీరు దొరికిపోయారు. మంగళవారం వీరిని సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అరెస్టయిన నిందితుల్లో అనుకల్ప్ మిశ్రా, లవ్ కుష్ మిశ్రా పాత్ర కూడా ఈ కుంభకోణంలో కీలకమని తెలుస్తోంది. వీరిద్దరూ అనిల్ మిశ్రాకు బంధువులేనని సమాచారం. అరెస్టయిన మరో నిందితుడు టిన్నూ యాదవ్ కూడా విరాళాల చోరీలో కీలకపాత్ర పోషించినట్లు విచారణలో వెల్లడైంది. ఆలయ సముదాయంలోని విరాళాల లెక్కింపు గది తాళాలు టిన్నూ వద్దే ఉండేవని, అతని సహకారంతోనే చోరీ సులువుగా జరిగిందని నిందితులు అంగీకరించారు. బ్యాంకు సిబ్బందితో కుమ్మక్కై ఈ నగదును స్వాహాఅనిల్ మిశ్రాతో ఉన్న సాన్నిహిత్యం వల్లే తాము ఇష్టారాజ్యంగా వ్యవహరించామని నిందితులు దర్యాప్తు అధికారులకు వివరించారు. ఆలయంలో విరాళాల లెక్కింపు ప్రక్రియలో అనిల్ మిశ్రా కూడా పాల్గొనేవారని, సీసీ కెమెరాలు ఎక్కడెక్కడ ఉన్నాయో తమకు తెలుసనని, తమను ప్రశ్నించే వారే లేరని నిందితులు చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో జజ కెమెరాల కళ్లు గప్పేందుకు ఒకరు నగదును తీసుకుంటుండగా మిగిలిన వారు అతన్ని అన్నివైపుల నుంచి కవర్ చేస్తూ నిలబడేవారని విచారణలో వెల్లడైంది. ఆ నగదు ముందు బాత్‌రూమ్‌లో దాచిపెట్టి, సమయం చూసుకుని బయటకు తీసుకెళ్లేవారని దర్యాప్తు అధికారులు గుర్తించారు. ట్రస్ట్ అధికారులతో ఉన్న సాన్నిహిత్యం కారణంగా వారిని ఎక్కడా ఎవరూ తనిఖీ చేయలేదని సమాచారం. కౌంటింగ్ రూమ్ ఒక తాళం చెవి టిన్నూ యాదవ్ వద్ద ఉండగా రెండోతాళం బ్యాంకు సిబ్బంది వద్ద ఉండేదని దర్యాప్తులో తేలింది. ఫలితంగా బ్యాంకు సిబ్బందితో కుమ్మక్కై ఈ నగదును స్వాహా చేసినట్లు స్పష్టమవుతోంది. దొంగిలించిన డబ్బులో టిన్నూ యాదవ్‌తో పాటు బ్యాంకు ఉద్యోగులు కూడా వాటాలు పంచుకున్నారని సమాచారం. విరాళాల లెక్కింపు ప్రక్రియకు సాదీ× అధికారం కలిగి ఉండగా, ఈ పని కోసం ఒక ప్రైవేట్ ఏజెన్సీని నియమించింది. నాలుగు హుండీల్లో వచ్చిన విరాళాలను 11 మంది బ్యాంకు సిబ్బంది, ముగ్గురు ఆలయ ట్రస్ట్ సభ్యులు సహా మొత్తం 14 మంది సభ్యుల బృందం లెక్కిస్తుంది. వీరిలో కొందరి హస్తం ఉండటం వల్లే నగదు స్వాహా సులభంగా జరిగిందని సమాచారం. ఈ వ్యవహారంపై దర్యాప్తు బృందం అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# ఆగష్టు 30న నీట్ పీజీ 2026 ప్రవేశ పరీక్ష.




**న్యూ ఢిల్లీ:** మెడికల్ విద్యార్థులకు 2026లో పీజీలో అడ్మిషన్ల కోసం నిర్వహించే నీట్ పీజీ ప్రవేశ పరీక్ష తేదీ వచ్చేసింది. ఆగష్టు 30న నీట్ పీజీ 2026 ప్రవేశ పరీక్ష జరగనుంది. ఇందుకోసం దరఖాస్తుల ప్రక్రియ జూలై 1 సాయంత్రం ఐదు గంటల నుంచి ప్రారంభమైంది. దరఖాస్తులు సమర్పించేందుకు చివరి తేదీ జూలై 21, రాత్రి 11.55 గంటలు. ఈ పరీక్షను ఎన్‌బీఈఎంఎస్ (నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్) సంస్థ నిర్వహిస్తుంది. ఇటీవల నీట్ యూజీ పేపర్ లీక్ నేపథ్యంలో పీజీలో ప్రవేశం కోసం అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కాపీయింగ్ జరగకుండా చాలా రూల్స్ అమలు చేయనుంది ఎన్‌బీఈఎంఎస్. టెస్ట్ సిటీ కేటాయింపు రూల్స్ మార్చేశారు. అంటే ముందుగా దరఖాస్తు చేసుకున్నంత మాత్రాన కోరుకున్న సిటీలో ప్రవేశపరీక్ష రాసే అవకాశం ఉండదు. ఫస్ట్ కమ్.. ఫస్ట్ సర్వ్‌డ్ బేసిస్ విధానం ఉండదు. అభ్యర్థులు పరీక్ష రాసేందుకు తప్పనిసరిగా మూడు రాష్ట్రాలను, అక్కడి సిటీలను ఎన్నుకోవాల్సి ఉంటుంది. వాటిలోంచే పరీక్ష రాసే సిటీలను కేటాయిస్తారు. ఆధార్ అథెంటికేషన్, బయోమెట్రిక్ రూల్స్‌ను తప్పనిసరి చేయనున్నారు. దీనికోసం విద్యార్థులు పరీక్ష రాసే సమయానికి చేతికి, వేళ్లకు హెన్నా, రంగులు వంటివి రాసుకుని ఉండకూడదు. ఇతరులతో అప్లికేషన్ వివరాలు పంచుకోకూడదు. అభ్యర్థులకు ఆగష్టు 11 నుంచి అడ్వాన్స్‌గా ఎగ్జామినేషన్ సిటీకి సంబంధించిన వివరాలు అందుబాటులో ఉంటాయి. ఆగష్టు 30న ప్రవేశ పరీక్ష జరిగితే, సెప్టెంబర్ 30లోపు ఫలితాలు వెల్లడవుతాయి. దరఖాస్తు సందర్భంగా పరీక్షుక సంబంధించిన నియమ నిబంధనల్ని అభ్యర్థులు తప్పనసరిగా చదవాలని ఎన్‌బీఈఎంఎస్ సూచించింది. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఏడుగురి సజీవదహనం



**దౌసా, జులై 1:** రాజస్థాన్‌లో ఈ తెల్లవారుజామున ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. దౌసా జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు, నిలిపి ఉంచిన ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాల్లో మంటలు చెలరేగడంతో ఘటనా స్థలంలోనే ఏడుగురు ప్రయాణికులు సజీవదహనమయ్యారు. స్థానిక సమాచారం ప్రకారం.. బస్సు వేగంగా వెళ్తూ రోడ్డు పక్కన ఉన్న ట్రక్కును వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు క్షణాల వ్యవధిలోనే బస్సులో భారీగా మంటలు వ్యాపించాయి. ప్రయాణికులు నిద్రమత్తులో ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టాయి. ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. 22 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి అతివేగమే కారణమా లేక డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్ల జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# హిందూ వివాహంలో రిజిస్ట్రేషన్ మాత్రమే సరిపోదు, ఆచారాలు అవసరం




అహ్మదాబాద్(గుజరాత్)జూలై, 1: హిందూ వివాహ వ్యవస్థ విశిష్టతపై గుజరాత్ హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. హిందూ సంప్రదాయాల ప్రకారం 'సప్తపది' (ఏడడుగులు) వంటి శాస్త్రోక్తమైన క్రతువులు, ఆచారాలు నిర్వహించకుండా కేవలం మ్యారేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందినంత మాత్రాన ఆ పెళ్లి చెల్లుబాటు కాదని హైకోర్టు స్పష్టం చేసింది. వివాహం అనేది కేవలం 'పాటలు, డ్యాన్స్‌లు, విందు వినోదాల' కోసం జరుపుకునే వేడుక కాదని కోర్టు వ్యాఖ్యానించింది. భౌగోళిక, సాంస్కృతిక వైవిధ్యాలు ఉన్నప్పటికీ, ఈ సంప్రదాయ వేడుకలు ఒక వ్యక్తి ఆధ్యాత్మికతను శుద్ధి చేసి, పరివర్తన చెందిస్తాయని నమ్ముతారని హైకోర్టు జూన్ 23 నాటి ఉత్తర్వులో పేర్కొంది. ఒక జంట మధ్య జరిగిన వివాహాన్ని చెల్లనిదిగా ప్రకటించడానికి నిరాకరించిన ఫ్యామిలీ కోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ, యూకేలో నివసిస్తున్న ఒక వ్యక్తి దాఖలు చేసిన అప్పీల్‌పై ఈ తీర్పు వెలువడింది. గతేడాది నవంబర్‌లో ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వును రద్దు చేస్తూ, జస్టిస్ ఇలేష్ వోరా, జస్టిస్ ఆర్.టి. వాచ్ఛానిలతో కూడిన డివిజన్ బెంచ్, సప్తపది వంటి ఆవశ్యకమైన వేడుకలను నిర్వహించడమే హిందూ వివాహానికి పునాది అని తన ఉత్తర్వులో పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రతిని సోమవారం అందుబాటులోకి తెచ్చారు. సప్తపది వంటి వేడుకలు.. అంటే వధూవరులు పవిత్రమైన అగ్ని ముందు కలిసి ఏడు అడుగులు వేయడం వివాహానికి పవిత్రమైన సంస్కారంగా ఆధ్యాత్మిక, సామాజిక, చట్టపరమైన హోదాను కల్పిస్తాయని కోర్టు పేర్కొందిఅసలు కేసేంటి?యునైటెడ్ కింగ్‌డమ్ (ఖఖ) లో నివసిస్తున్న కౌశల్ సోనార్ అనే వ్యక్తికి, అహ్మదాబాద్‌కు చెందిన ఒక మహిళకు పెళ్లయినట్లు ఒక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ వెలుగులోకి వచ్చింది. అయితే, సదరు మహిళ తన తల్లిదండ్రుల వద్దకు వచ్చి మ్యారేజ్ సర్టిఫికేట్ చూపించే వరకు తనకు ఆ పెళ్లి గురించి తెలియదని, తన సంతకాన్ని ఫోర్జరీ లేదా మోసపూరితంగా సేకరించారని కౌశల్ కోర్టును ఆశ్రయించాడు. తమ మధ్య ఎలాంటి హిందూ సంప్రదాయ వివాహ క్రతువులు జరగలేదని, భార్యాభర్తలుగా కలిసి ఉండలేదని స్పష్టం చేశాడు. ఈ వివాహం చెల్లదంటూ కౌశల్ దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలో ఫ్యామిలీ కోర్టు కొట్టివేయగా, ఆయన హైకోర్టులో అప్పీల్ చేశారు. విచారణలో.. తమ మధ్య ఎలాంటి సంప్రదాయ వివాహ క్రతువులు జరగలేదని సదరు మహిళ కూడా అంగీకరించింది. దీంతో ఫ్యామిలీ కోర్టు తీర్పును తప్పుబడుతూ హైకోర్టు ఆ వివాహాన్ని రద్దు చేసింది.

# రూ.3 కోట్ల లంచం కేసు.. ఐపీఎస్ అధికారి దీపక్ గహ్లోవత్ అరెస్ట్




**న్యూఢిల్లీ, జులై 1:** ఐపీఎస్ అధికారి దీపక్ గహ్లోవత్ అరెస్ట్ అయ్యారు. 3 కోట్ల రూపాయల లంచం కేసులో సీబీఐ అధికారులు ఆయనను అరెస్ట్ చేశారు. కేసు వివరాలను అధికారులు బుధవారం మీడియాకు వెల్లడించారు. ఆ వివరాల మేరకు.. దీపక్ ఢిల్లీలోని బీసీఏఎస్‌లో విధులు నిర్వహిస్తున్నారు. నకిలీ మందుల తయారీ రాకెట్ కేసులో ఆయన 3 కోట్ల రూపాయలు లంచం అడిగినట్లు అధికారులకు తెలిసింది. ఈ నేపథ్యంలోనే దీపక్ నివాసం, కార్యాలయంలో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించారు. డిజిటల్ పరికరాలు, హార్డ్ డిస్క్‌లు, కీలక పత్రాలతో పాటు 90 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. నకిలీ మందుల తయారీ కేసులో జూన్ 8వ తేదీన సీబీఐ అధికారులు ఢిల్లీ పోలీస్ క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ సింగ్, మధ్యవర్తి రాజ్ కుమార్, వ్యాపారవేత్త ఎన్ రాజాపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అదే రోజు సాయంత్రం సింగ్, రాజ్‌కుమార్‌తో పాటు మరో ఐదుగురిని అరెస్ట్ చేశారు. విచారణ సందర్భంగా దీపక్ పేరు వెలుగులోకి వచ్చింది. తన ఇన్‌ఫ్లుయెన్స్ ఉపయోగించి నకిలీ మందుల తయారీ కేసు నుంచి బయటకు తీసుకు వస్తానని దీపక్.. ఎన్ రాజాకు మాటిచ్చారు. ఇందుకోసం 3 కోట్ల రూపాయలు ఇవ్వమని అడిగారు. అదికూడా 1.5 కోట్ల రూపాయలు ముందుగానే చెల్లించాలని దీపక్ కోరారు. ఏరోసిటీలోని దీపక్ ఆఫీస్‌లో ఈ మేరకు ఓ ఒప్పందం కుదిరింది. దీపక్, ఎన్ రాజాల మధ్య సింగ్ మీడియేటర్‌గా వ్యవహరించాడు. ఎన్ రాజా హవాలా ద్వారా కోటి రూపాయలు సమకూర్చి సింగ్‌కు ఇచ్చాడు. సింగ్ సగం డబ్బులను మరో మీడియేటర్ ప్రభాత్‌కు ఇచ్చాడు. ఈ నేపథ్యంలోనే సీబీఐ అధికారులుఇచ్చాడు. సింగ్ సగం డబ్బులను మరో మీడియే సింగ్‌తో పాటు రాజ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. వీరి అరెస్ట్‌తో దీపక్ గుట్టురట్టయింది.

# గోవధపై సుప్రీంకోర్టుకు తమిళనాడు ప్రభుత్వం.



**న్యూఢిల్లీ, జులై 1:**గోవధపై నిషేధం విషయంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంలో గోవధను నిషేధిస్తూ గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతి రేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు బుధవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తమిళనాడు సెక్రెటరీ ఈ పిటిషన్ దాఖలు చేశారు. మద్రాస్ హైకోర్టు తీర్పు.. తమిళనాడు యానిమల్ ప్రిజర్వేషన్ యాక్ట్, 1958కి వ్యతిరేకంగా ఉందని తమిళ నాడు ప్రభుత్వం సుప్రీం కోర్టుకు తెలిపింది. తమిళనాడు చట్టం ప్రకారం పదేళ్లు దాటిన గోవులను, సంతానోత్పత్తికి పనికిరాని గోవుల ను, వ్యవసాయం వంటి వాటిలో పనికి ఉపయోగపడని వాటిని వధించవచ్చు. దీనికి సంబంధిత అథారిటీ నుంచి సర్టిఫికెట్ తీసుకుంటే చాలు. అలాగే, ఇతర కేంద్ర చట్టాలను కూడా తమిళనాడు ప్రభుత్వం ప్రస్తావించింది. దీని ప్రకారం నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని వధించవచ్చని, కానీ, పూర్తిగా గోవధపై నిషేధం విధించే చట్టం లేదని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఈ పిటిషన్‌లో హిందూ మక్కల్ కచ్చి సంస్థ యూత్ విభాగం సెక్రెటరీ కే.సూర్య, రాష్ట్ర డీజీపీని ప్రతివాదులుగా పేర్కొన్నారు. విజయ్ ఆధ్వర్యంలోని టీవీకే సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# మదర్సా బోర్డు రద్దు చేసిన ఉత్తరాఖండ్..



**ఉత్తరాఖండ్** :మదర్సా బోర్డుల విషయంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉత్తరాఖండ్ మదర్సా ఎడ్యుకేషన్ బోర్డును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిప్రకారం రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుంచి మదర్సాలు రద్దవుతాయి. కొత్త నిబంధన ప్రకారం.. గుర్తింపు కలిగిన మదర్సాలు ఇకపై సాధారణ స్కూల్స్‌గా పరిగణిస్తారు. ఈ మదర్సాలన్నీ రాష్ట్ర మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ అథారిటీ కిందికి వస్తాయి. మదర్సాలను స్కూల్స్‌గా గుర్తిస్తూ, వీటికి సంబంధించిన ప్రణాళికలు, పాఠ్యాంశాలు, పరిపాలన, గుర్తింపు వంటి వాటిని పర్యవేక్షించే బాధ్యత ఈ అథారిటీలదే.

# పదమూడేళ్ల బాలికపై 30మంది సామూహిక అత్యాచారం



**రాజస్థాన్:**రాజస్థాన్‌లో దారుణం జరిగింది. పదమూడేళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. దాదాపు 30 మంది వరకు అత్యాచారం, లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నిందితులకు సంబంధించిన నాలుగు హోటళ్లను అధికారులు కూల్చేశారు. రాజస్థాన్‌లోని, శ్రీగంగానగర్‌కు చెందిన పదమూడేళ్ల బాలిక జూన్ 18న కిడ్నాప్‌నకు గురైంది. బాలికను స్థానిక రిక్షా కార్మికుడు ఎత్తుకెళ్లి ఒక హోటల్ నిర్వాహకుడికి ఇచ్చేశాడు. ఆ హోటల్ ఓనర్ బాలికపై హోటల్‌లో అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఇతర హోటళ్లకు కూడా బాలికను తీసుకెళ్లాడు. అలా, నాలుగు హోటళ్లలో చిన్నారిపై అత్యాచారం, లైంగికదాడి జరిగింది. దాదాపు ఐదు రోజులపాటు బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. వివిధ హోటళ్లలో మొత్తం 30 మంది వరకు ఈ దారుణానికి ఒడిగట్టారు. దీంతో బాలిక నొప్పితో ఇబ్బంది పడుతూ, ఏడుస్తుంటే తనకు ఆల్కహాల్ తాగించి, మరీ లైంగిక దాడి చేశారు. ఈ దాడిలో నాలుగు లేదా అంతకుమించి హోటల్స్ ఓనర్స్ ప్రధాన పాత్ర పోషించారు. అంతేకాకుండా ఈ లైంగికదాడిని దాచిపెట్టే ప్రయత్నం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. నలుగురు ప్రధాన నిందితులకు సంబంధించిన నాలుగు హోటళ్లను బుధవారం బుల్డోజర్లతో కూల్చేశారు. ఈ ఘటనలో ఇప్పటివరకు మొత్తం 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. మిగతావారి కోసం గాలిస్న?న్నారు. నిందితుల పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హరిశంకర్ తెలిపారు. ఈ అత్యాచారంపై స్థానికుల్లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భారీ ఎత్తున నిరసనలు చేస్తున్నారు.

# దేశంలోనే అత్యధిక పెన్షన్ల పంపిణీలో ఏపీ రికార్డ్: ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ, జులై 1:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఇంటింటికీ పెన్షన్ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) పాల్గొన్నారు. ప్రజలకు స్వయంగా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు అంతా కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే అత్యధిక పెన్షన్లు ఇచ్చే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రికార్డు సృష్టించిందన్నారు. పేదవారి కళ్లల్లో ఆనందం చూడాలనే ముఖ్యమంత్రి పెన్షన్ పెంచారని చెప్పారు.ఏపీలో ప్రతి సంవత్సరం రూ.32 వేల కోట్లు పెన్షన్‌గా ఇస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా.. ప్రతినెలా ఈ పెన్షన్ల కార్యక్రమం ఒకటో తేదీన తెల్లవారుజామున 6 గంటలకు మొదలుపెట్టి 8:30 నుంచి 9 గంటలకు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రజలందరూ హర్షధ్వానాలతో ఆమోదిస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# విజయవాడ సాయికృష్ణ కేసులో కీలక పరిణామం

**: విజయవాడ:** కృష్ణలంకకు చెందిన సాయికృష్ణ శవాన్ని సీఐ నాగరాజు సహా నిందితులంతా కూడబలుక్కుని మాయం చేశారని సిట్ తెలిపింది. ఈ కేసులో లొంగిపోయిన కానిస్టేబుల్స్ అశోక్, నాని రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు ప్రస్తావించింది. విజయవాడ కోర్టు ఆదేశాల మేరకు నిందితులిద్దరినీ పోలీసులు వేర్వేరు జైళ్లకు తరలించారు. విజయవాడలో సంచలనం రేపిన సాయికృష్ణ మృతి కేసులో లొంగిపోయిన కానిస్టేబుల్స్ అశోక్, నానికి విజయవాడలోని ాజీవీఖీజ కోర్టు న్యాయాధికారి శ్రీకాంత్ ఈనెల 14 వరకు రిమాండ్ విధించారు. రాజమ హేంద్రవరం జైల్లో సీఐ నాగరాజు ఉన్నందున వారిద్దరినీ అక్కడకు పంపొద్దన్న సిట్ విజ్ఞప్తి మేరకు నానిని ఏలూరు జైలుకు, అశోక్‌ను మచిలీపట్నం కారాగారానికి తరలించాలని ఆదేశించారు.

కూడబలుక్కుని శవం మాయం: ఈ సందర్భంగా కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో సిట్ అధికారులు కొన్ని అంశాలు ప్రస్తావించారు. సాయికృష్ణను కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో మే 8న రాత్రి సీఐ నాగరాజు, కానిస్టేబుళ్లు అశోక్, నాని, బాబూరావు హెడ్‌కానిస్టేబుల్ సాంబయ్య విచారించారని తెలిపింది. కస్టడీలో విపరీతంగా కొట్టడం వల్లే చనిపోయినట్లు వివరించింది.నిందితులంతా



కూడబలుక్కుని శవాన్ని మాయం చేసినట్లు స్పష్టం చేసింది. మే 6 నుంచి 8 వరకూ సాయికృష్ణ మూడురోజులపాటు స్టేషన్లో ఉన్నాడు. అతర్వాతే అతని ఫోన్ టవర్ లొకేషన్ ఆచూకీ లేదని రిమాండ్ రిపోర్టులో సిట్ పేర్కొంది. టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ నవీన్, కానిస్టేబుళ్లు కృష్ణ,రాంబాబు,కృష్ణలంక స్టేషన్ కానిస్టేబుల్ బాబూరావుతో కూడిన బృందం సాయికృష్ణను మే6న మార్కాపురం నుంచి విజయవాడకు తెచ్చినట్లు తెలిపింది.గంజాయి అమ్మకందారుల కోసం: మే, 8న గంజాయి అమ్మకందారులను అదుపులోకి తీసుకునేందుకు సాయికృష్ణను నాని, బాబూరావు గుణదల తీసుకెళ్లినట్లు తెలిపింది. మే, 6, 8 తేదీల్లో పోలీసులు సాయి కృష్ణను కొత్త ప్రభుత్వాస్పత్రిలో చేర్పిం చారని, తన అనారోగా ్యనికి కృష్ణలంక పోలీసులే కారణమని చెప్పాడు. సాయిక ృష్ణను శాంతి ఒపజేసేందుకు అశోక్ ప్రభు త్వాసుపత్రికి వెళ్లినట్లు సాంకేతిక ఆధారాలు న్నాయని రిమాండ్ రిపోర్టులో సిట్ తెలిపింది. విచారణలో నోరు విప్పలేదు: విచారణలో ఇద్దరు నిందితులు కొన్ని ప్రశ్నలకు నోరు విప్పలేదని, స్టేషన్లో వారి రోజువారీ విధులకు సంబంధించిన ప్రశ్నలకూ సమాధానాలివ్వలేదని సిట్ స్పష్టం చేసింది. ఐతే నిందితులు, సాక్షుల కాల్‌డేటాను విశ్లేషిస్తే కొన్ని ఆధారాలు దొరికాయని తెలిపింది. మార్కాపురం వెళ్లిన పోలీసు బృందం, సాయికృష్ణ ఫోన్ల సెల్టవర్ లొకేషన్లు మార్కాపురం పట్టణంలోని వడ్డే బజారు సెల్ టవర్ పరిధిలో ఉన్నాయని వివరించింది. అక్కడి నుంచే సీఐ నాగరాజుతో మాట్లాడారని తెలిపింది. అశోక్, నాని ఆధారాలు దొరక్కుండా తమ ఫోన్లను ధ్వంసం చేశాని సిట్ గుర్తించింది.నిందితులుగా కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుల్: తాము నాగ్‌పూర్ వెళ్లామని, అక్కడ ఆర్థిక సమస్యల కారణంగా ఫోన్లను విక్రయించామని విచారణలో చెప్పారని రిమాండ్ రిపోర్టులో సిట్ పేర్కొంది. ఎవరికి అమ్మారని లోతుగా ప్రశ్నిస్తే గుర్తు తెలియని వ్యక్తులకంటూ సమాధానాలిచ్చినట్లు తెలిపింది. ఫోన్లలోని కీలక సమాచారం బయటకు రాకుండా ఇదంతా చేశారని సిట్ భావిస్తోంది. ఈ కేసులో అశోక్, నానితో పాటు కానిస్టేబుల్ బాబూరావు, హెడ్ కానిస్టేబుల్ సాంబయ్యనూ నిందితులుగా చేరుస్తూ కోర్టులో సిట్ మెమోలు దాఖలు చేసింది. ఒకట్రెండు రోజుల్లో వారినీ అరెస్టు చూపి కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది.సాయికృష్ణ కేసులో మరో ఇద్దరు అరెస్టు: విజయవాడ కృష్ణలంక సాయికృష్ణ మృతి కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇద్దరు కానిస్టేబుళ్లను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. కృష్ణలంక క్రైమ్ కానిస్టేబుళ్లు బాబురావు, సాంబయ్యను పోలీసులు అరెస్ట్ చేసి ప్రశ్నించారు. అనంతరం భారీ భద్రత మధ్య ఇద్దరినీ విజయవాడ రెండో ఏసీఎం కోర్టుకు తరలించారు. కోర్టులో ఇద్దరినీ హాజరుపరిచారు. విచారణ జరిపిన న్యాయమూర్తి ఇద్దరికీ 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. సాంబయ్యను గన్నవరం జైలుకు, బాబురావును అవనిగడ్డ జైలుకు తరలించాలని ఆదేశించారు.

# 2029 ఎన్నికలకు వైసీపీ ఎజెండా ఫిక్స్.. మేనిఫెస్టోపై వైఎస్ జగన్ కీలక ప్రకటన

**అమరావతి:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 2029 ఎన్నికలకు ఎజెండా ఫిక్స్ చేశారు.. ఈసారి కొత్త నినాదంతో ఎన్నికలకు వెళతామని ప్రకటించారు. వచ్చే ఎన్నికలు మావిగన్ వర్సెస్ అమరావతి మధ్య జరుగుతాయని.. ఎన్నికల్లో రాష్ట్ర ప్రజల మద్దతు ఎవరికి ఉంటుందో చూసుకుందామంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము మావిగన్‌కు కట్టుబడి ఉన్నామని.. అదే ఎజెండాతో వచ్చే ఎన్నికలకు వెళ్తామని తేల్చి చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మావిగన్‌ను మేనిఫెస్టోలో చేరుస్తామన్నారు. తాను అమరావతికి వెళితే రాజధానికి వ్యతిరేకమని ప్రచారం చేస్తున్నారని.. తాను ఎవరికీ వ్యతిరే కం కాదని, అమరావతి పేరుతో జరుగుతున్న అవినీతికి మాత్రమే వ్యతిరేకమన్నా రు. అమరావతిలో రైతుల ఆవేదన, చంద్రబాబు చేస్తున్న స్కామ్‌ల గురించి మాత్రమే ప్రశ్నిస్తున్నానన్నారు. అమరావతిలో భూసేకరణ పేరుతో రైతుల్ని వేధిస్తున్నారని జగన్ ఆరోపించారు. రాజధాని ప్రాంత రైతులు ఇంకా భూమి ఎందుకుని ప్రశ్నిస్తున్నారని.. వారు అడుగుతున్న దాంట్లో తప్పేముందన్నారు. అమరావతిలో రైతుల సమస్యలు బయటకు రాకుండా చేస్తూ.. ఈ అంశాలపై ప్రశ్నించేవా రిని రౌడీషీటర్లుగా ముద్ర వేస్తున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతికి వెళ్లిన వైఎస్సా ర్‌సీపీ నేతలపై



దాడులు చేసి.. తిరిగి వారిపైనే కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. అమరావతి రైతులు తనను కలిసి సమస్యలు చెప్పుకున్నారని.. వారి కోరిక మేరకు వైఎస్సార్‌సీపీ నేతలు రాజధాని ప్రాంతానికి వెళ్లారన్నారు. రైతుల కోసం వెళ్లిన నేతల్ని అడ్డుకుని దాడి చేసి.. బాధితులైనవారిపైనే కేసులు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో ఇలాంటి అరాచకాలు ఎన్నో జరిగాయన్నారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థ, శాంతిభద్రతలపై ప్రజల్లో ఆందోళన ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు వైఎస్ జగన్. రాష్ట్రంలో ఏ పంట వేసినా గిట్టుబాటు ధరపై రైతులకు నమ్మకం లేకుండా పోయిందని.. అందుకే వారు రోడ్డెక్కి ఆందో ళనలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని, రైతుల సమస్యల్ని పట్టించుకోకుండా వదిలేసిందని.. అవినీతి, దోపిడీ, రెడ్‌బుక్ రాజకీయాలకు ప్రాధాన్యమిస్తుందన్నారు. రాష్ట్రంలో పొగాకు రైతులు, మామిడి రైతులు, ఆక్వా రైతుల పరిస్థితి దారుణంగా ఉందని.. అందుకే అన్నదాతలు ఎక్కడికక్కడే ఆందో ళనలకు దిగుతున్న పరిస్థితుల్ని చూస్తున్నామన్నారు. రైతులు రోడ్డెక్కడం అంటే ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు జగన్. రాజకీయాల్లో పార్టీల నేతల మధ్య పరస్పర విమర్శలు సహజమే కానీ.. సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టడం సరికాదన్నారు జగన్. అధికార పార్టీ నేతల్ని అదుపులో ఉండేలా చూడాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని.. వచ్చే ఎన్నికల్లో ఇదే ఎజెండాతో తీర్పు కోరతామన్నారు. రాష్ట్రంలో కుల, మతాల పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నారని.. అధికార పదవుల్లో ఉన్నవారే దళితులు, దళిత క్రైస్తవులు, ఇతర బడుగు, బలహీన వర్గాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. హే రామ్ సేవ్ ఆంధ్రా అన్నారు జగన్. ఆంధ్రప్రదేశ్‌లో లా అండ్ ఆర్డర్ కంట్రోల్‌లో లేదని.. విజయవాడలో సాయికృష్ణను కస్టడీలోకి శవాన్ని కూడా మాయం చేయడం దారుణమన్నారు. విజయవాడలో సాయికృష్ణ, పోలీసుల వేధింపులకు బలైపోయిన క్రాంతికుమార్, కర్నూలు జిల్లాలో దళిత మహిళ గంగమ్మ లాకప్‌డెత్, తెనాలిలో తిరుపతమ్మ కేసు, శ్రీకాకుళం జిల్లాకు చెందిన కళావతి కేసుల్ని చూస్తే రాష్ట్రంలో ఉన్న భయాన వాతావరణానికి, చంద్రబాబు నడుపుతున్న జంగిల్‌రాజ్‌కు ఉదాహరణగా నిలిచాయన్నారు.


# కృష్ణా తూర్పు డెల్టా కాలువలకు 3200 క్యూసెక్కుల నీరు విడుదల



**అమరావతి, జులై 1:** కృష్ణా డెల్టాకు నీరు విడుదలైంది. (బుధవారం) కృష్ణా తూర్పు డెల్టా కాలువలకు 3200 క్యూసెక్కుల నీటిని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నేత గద్దె అనూరాధ, ఆంధ్రప్రదేశ్ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు తదితరులు హాజరయ్యారు. ఎగువన వర్షాలు లేకపోవడంతో ఇరిగేషన్ అధికారులు పులిచింతల ప్రాజెక్టులోని నీటిని డెల్టా అవసరాలకు వాడుతున్నారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులో వరద వచ్చే వరకు పులిచింతల నీరే ఆధారంకానుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కృష్ణా డెల్టాలో పుష్కలంగా రైతులు పంటలు పండించాలని ఆకాంక్షించారు. 3200 క్యూసెక్కుల నీటిని నేడు కృష్ణా తూర్పు డెల్టాకు విడుదల చేశామని తెలిపారు. కృష్ణమ్మకు పసుపు, కుంకుమ సారే సమర్పించి నీటిని విడుదల చేసినట్లు చెప్పారు. ఏరువాక కార్యక్రమం తరువాత నీటి విడుదల అనేది రైతులకు ఆనందించదగ్గ రోజని కలెక్టర్ వెల్లడించారు.ఏపీలో ఇప్పటికే రైతులకు ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులను అందించిందని ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు తెలిపారు. జులై 1న నీటి విడుదల ఉంటుందని చెప్పారని... చెప్పినట్టే నేడు మంత్రి నిమ్మల రామానాయుడు మార్గదర్శకత్వంలో కలెక్టర్ నీటిని విడుదల చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎల్‌నినోపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారని.. ఆ కారణంగా మంత్రి నిమ్మల రామానాయుడు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని గోపాలకృష్ణ పేర్కొన్నారు.

# ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్లను పంపిణీ చేసిన హోం మంత్రి అనిత

**అనకాపల్లి జిల్లా, జులై 1:** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కొనసాగుతోంది. ఆయా నియోజకవర్గాల్లో లబ్ధిదారులకు మంత్రులు, అధికారులు పెన్షన్లను పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో పాత పెద్దిరెడ్డి వారి వీధిలో హోం మంత్రి అనిత పెన్షన్లను పంపిణీ చేశారు. వర్షంలో కూడా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షే మాలను అడిగి తెలుసుకున్నారు. పాయక రావుపేట వార్డుల్లో పర్యటించిన అనిత.. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అధికారు లకు ఆదేశాలు జారీ చేశారు.మామిడిపండ్లు అమ్మే పైడమ్మతో హోం



మంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. ఆపై ఆమె వద్ద పండ్లను కొనుగోలు చేశారు. పాయకరావుపేటలో రోడ్డుపక్కన టిఫిన్ షాపు నిర్వాహకురాలిని పలకరించారు. అక్కడే స్థానిక నాయకులతో కలిసి అనిత గారెలు తిన్నారు. అనంతరం పాయకరావుపేట ్రాంజలో నూతన భవనాన్ని హోం మంత్రి అనిత ప్రారంభించారు.

# యువత శక్తి సామర్థ్యాలతోనే వికసిత్ భారత్ సాధ్యం

విజయవాడయువత శక్తి సామర్థ్యాలతోనే వికసిత్ భారత్ సాధ్యమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతపురంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ వర్సిటీలో తొలి స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయంలో కష్టపడినట్లే భవిష్యత్తులోనూ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని సూచించారు.తాము ఎన్నుకున్న రంగాల్లో విజయం సాధించి సమాజానికి సేవ చేయాలని కోరారు. సమాజంలో తమ వంతు పాత్ర పోషించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఏఐ, డేటా సైన్స్ వంటి సాంకేతికతలను విద్యా



ర్థులు అందిపుచ్చుకోవాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ వర్సిటీ స్నాతకోత్సవంలో మాట్లాడిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ ప్రాంతం ఎడ్యుకేషనల్ హబ్‌గా ఎదుగుతోందని చెప్పారు." భవిష్యత్తు కోసం నూతనోత్సాహంతో విద్యార్థులు తయాం ్వుతారు. నీలం సంజీవరెడ్డి అనంతపురం జిల్లాకు చెందినవారే. వారు భారతమాత ముద్దు బిడ్డలు. నీలం సంజీవరెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ప్రేరణ కలిగిస్తాయి. వర్సిటీలో కష్టప డినట్లే భవిష్యత్తులోనూ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి. సమాజంలో మీవంతు పాత్ర పోషించే అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవా లి. కొత్త ఆలోచనలతో నూతన సాంకేతికతకు నాంది పలకాలి. ఏఐ, డేటా సైన్స్ వంటి సాంకేతికతలను అందిపుచ్చుకోవాలి. సవాళ్లను అధిగ మించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలి. వికసిత్ భారత్ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ముఖ్యమైంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధనలో ప్రతిఒక్కరి భాగస్వామ్యం అవసరం." - ద్రౌపదీ ముర్ము, భారత రాష్ట్రపతితొలి బ్యాచ్‌కు ప్రత్యేక గుర్తింపు : అంతకుముందు మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, " వేలమంది విద్యార్థులున్నా తొలి బ్యాచ్‌కు ఒక గుర్తింపు ఉంటుంది. పతకాలు సాధించిన ప్రతిఒక్క విద్యార్థికి అభినందనలు. భవిష్యత్తు కలల సాకారానికి ఇదో వేదిక. విద్యార్థులు మరింత బాధ్యతాయుతమైన స్థానానికి రాబోతు న్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకం.మారుమూల ప్రాంతం నుంచి రాష్ట్రపతి స్థాయి వరకు ముర్ము స్వయంకృషితో ఎదిగారు. విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దుతాం. నూతన సాంకేతికత అభివృద్ధిలో యువత దూసుకెళ్లాలి. ఎన్నో ఆవిష్కరణలకు సీఎం చంద్రబాబు బాటలు వేశారు. అవకాశాలు వస్తాయి, వాటిని సరైన క్రమంలో విద్యార్థులు ఉపయోగించుకోవాలి. విజయం వరించాలంటే కష్టపడాలి, సరైన ప్రణాళిక అవసరం. ధైర్యంతో వేసే ప్రతి అడుగు భవిష్యత్తుకు చూపుతుంది." అని మంత్రి లోకేశ్ తెలిపారు.

# ప్రకృతి వారసత్వాన్ని కాపాడుకోవటం బాధ్యతగా భావించాలి

**అమరావతి:** ప్రకృతి వారసత్వాన్ని కాపాడుకోవటం అందరి బాధ్యతగా భావించాలని ఉపముఖ్యమంత్రి పవ న్ కల్యాణ్ పేర్కొన్నారు. మనిషి ప్రకృతిని పరిర ్క్షిస్తూ అభివృద్ధి సాధించినప్పుడే అది నిజమైన అభివృద్ధి అవుతుందని స్పష్టంచేశారు. అందుకే నక్షత్రవనాలు, రాశి వనాల ద్వారా సంప్రదాయా లకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. అదే సమయంలో ట్రెక్కింగ్ వంటి సాహస క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని తన క్యాంపు కార్యాల యంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు పవన్ కల్యాణ్ అనంతపురం, శ్రీ సత్యసాయి, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల పరిధిలో 12 నగర వనాలు, 6 ఎకో టూరిజం పార్కులను



వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి నెల్లూరు నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. రూ.36 కోట్ల వ్యయంతో నగరవనాలు, ఎకో పార్కులు ఏర్పాటు చేశామని పవన్ కల్యాణ్ తెలిపారు. కాంక్రీట్ జంగిల్?గా మారుతున్న నగరాల్లో పచ్చదనం పెంచడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. నగరాల్లో పచ్చదనం పెంచడానికి ఇవి దోహదపడతాయని పవన్ కల్యాణ్ తెలిపారు. కాలుష్యంతో నిండిపోతున్న నగరాలకు ఇవి ఊపిరి పోస్తున్నాయని అభిప్రాయపడ్డారు. అర్బన్ గ్రీన్ ఇన్‌ఫ్రాకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. నగరవనాల్ని రాబోయే అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు."అర్బన్ గ్రీన్ ఇన్‌ఫ్రాకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ప్రకృతితో పాటు అభివృద్ధి సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి. నక్షత్రవనాలు, రాశి వనాల ద్వారా సంప్రదాయాలకు పెద్దపీట. నగరవనాలు రాబోయే తరాల కోసం నిర్మిస్తున్న పచ్చని వారసత్వం. ప్రకృతి వారసత్వాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతగా భావించాలి."

# రెయిన్ అలర్ట్: బంగాళాఖాతంలో అల్పపీడనం.



**విశాఖపట్నం, జులై 1:** ఆంధ్రప్రదేశ్‌లో వారం రోజుల పాటు భారీ వర్షాలు పడే సూచనలు కనిపిస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. జులై 3న వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాబోయే వారం రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ముఖ్యంగా ఉత్తర కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అలాగే కోస్తా తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీచే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సముద్రం అల్లకల్లోలంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ సూచించింది. సముద్రంలోకి వెళ్లిన వారు వెంటనే తీరానికి చేరుకోవాలని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# ఇది 'జల' వరమా లేక కలవరమా జూన్‌లో నిరాశ్ట ఆశలన్నీ జులై పైనే!



హైదరాబాద్ :నైరుతి రుతుపవనాలు ఆలస్యం అవడంతో ఆశించినంతగా వర్షాలు కురవడం లేదు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆయకట్టు రైతులను జూన్ నెల నిరాశప రిచింది. కృష్ణా, గోదావరి బేసిన్లలో ఇప్పటి వరకు కూడా ప్రవాహాలు కనిపించకపోవడం, ఆలమట్టి జలాశయంలోకి జూన్ ఆఖరు వరకు చుక్కనీరు రాకపోవడం దశాబ్దాలకాలం తర్వాత ఇప్పుడే అవడంతో ఆందోళన కలిగిస్తోంది. 2014-15 జూన్‌లో ఆలమట్టిలోకి కేవలం 0.23 టీఎంసీ మాత్రమే రాగా, 2016-17 0.69 టీఎంసీ వచ్చింది. ఈ సంవత్సరం కరవైంది. జూన్?లో ఆలమట్టిలోకి ప్రవాహం మొదలైతే జులైలో దిగువకు విడుదల చేసే అవకాశం ఉండేది. కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని ఆయకట్టుకు, తాగునీటి అవసరాల కు జులై నెల కీలకం రానుంది. 100 టీఎంసీలు వస్తేగానీ దిగువకు విడుదల లేదు : కృష్ణా బేసిన్‌లో ప్రధాన ప్రాజెక్టుల కింద దాదాపుగా 40 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. ఏడాది క్రితం జూన్? నెలఖారి నాటికి 88 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇపుడు కేవలం 21.5 టీఎంసీలు మాత్రమే ఉంది. ఆలమట్టి లోకి కనీసం 100 టీఎంసీలు వస్తేగానీ దిగువకు నీటి విడుదల ప్రారంభం కాదు. దిగువ ప్రాంతంలో ఉన్న నారాయణపూర్‌లోనూ గత ఏడాది కంటే తక్కువ నిల్వలు ఉన్నాయి. భీమాలోనూ ప్రవాహం లేదు. తుంగభద్రలోకి ఇప్పటివరకు వచ్చింది కేవలం 0.4 టీఎంసీ మాత్రమే. ఈ ప్రాజెక్టులోకి వంద టీఎంసీలకు మించి నీరు వస్తేగానీ గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోకి విడుదల చేస్తారు. జూరాలలోకి స్థానికంగా కురిసిన వర్షంతో నామమాత్రంగా నాలుగు టీఎంసీలు మాత్రమే వచ్చింది. జూరాల ఆయకట్టుతోపాటు నెట్టెంపాడు, భీమా ఆయకట్టు అవసరాలకు కూడా ఎగువ నుంచి రావాల్సిందే. శ్రీశైలం ప్రాజెక్టులో 5.2 టీఎంసీలు మాత్రమే : రెండు తెలుగు రాష్ట్రాలకు కీలకమైన ప్రాజెక్టు శ్రీశైలం. స్థానికంగా కురిసిన వర్షాలకు ఇప్పటివరకు 5.2 టీఎంసీలు మాత్రమే వచ్చి చేరింది. గత ఏడాది ఈ ప్రాజెక్టులో ఈ సమయానికి 152 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 42 టీఎంసీలే ఉన్నాయి. రాష్ట్రంలో కల్వకుర్తి, నాగార్జున సాగర్ ఎడమకాలువ, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్?లో ఎస్సార్బీసీ, నాగార్జున సాగర్ కుడికాలువతో పాటు కృష్ణా డెల్టా అంతా శ్రీశైలంపైనే ఆధారపడి ఉంది. మిగులు జలాల ఆధారంగా నిర్మించిన హంద్రీనీవా, తెలుగుగంగ ఇలా అనేక ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు కృష్ణ నది ప్రవాహమే దిక్కు. బచావత్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీలలో 450 టీఎంసీలు ఎగువ నుంచి రావాల్సిందే. తెలుగు రాష్ట్రాల్లో ఆయకట్టు ఆలమట్టి, తుంగభద్ర నుంచి రావాల్సిన ప్రవాహం ప్రత్యేకించి ఆలమట్టిపై ఎక్కువగా ఆధారపడి ఉంది. కానీ ప్రస్తుత పరిస్థితులు ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గోదావరి బేసిన్‌లో పరిస్థితి ఇలా : గోదావరి బేసిన్?లో పరిస్థితి కూడా నిరాశజనకంగానే ఉంది. శ్రీరామసాగర్ లోకి జూన్ నెలలో ఒక టీఎంసీ మాత్రమే వచ్చింది. ఈ ప్రాజెక్టు కింద తొమ్మిది లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. నిజాంసాగర్?లోకి చుక్కనీరూ రాలేదు. మిడ్‌మానేరు, లోయర్?మానేరు, ఎల్లంపల్లి, కడెం అన్ని ప్రాజెక్టులలో పరిస్థితి ఇలానే ఉంది. నిరాశపరిచిన జూన్ నెల : తెలంగాణలో జూన్‌లో 385 మండలాల్లో వర్షాలు లేవు. జూన్ నెలాఖరు మంగళవారం కురిసిన వర్షం పూర్తిగా నిరాశ పరిచింది. రుతుపవనాలు 8న రాష్ట్రంలోకి ప్రవేశించాయి. తెలంగాణలో మొత్తం 131.4 మి.మీల వర్షపాతం నమోదు కావాలి. 111.6 మి.మీ నమోదైంది. ఐదు జిల్లాల్లో 50 శాతానికిపైగా లోటు ఉంది. గడిచిన ఐదారు రోజులుగా కురిసిన ఓ మోస్తరు వర్షాలతో కొన్ని జిల్లాల్లో లోటు శాతం కొంత వరకు తగ్గింది. ఖమ్మం, ములుగు, నల్గొండ, నారాయణపేట, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో మాత్రం సాధారణంగా కంటే కొంచెం ఎక్కువగా వర్షాలు పడ్డాయి.

# రైతు ఆశీర్వాద సభ కాదు.. శాపనార్థాల సభ




నిజామాబాద్ :

రైతులను అడుగడుగునా ద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ( ) అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు ఆశీర్వాద సభ అంటూ నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిట్టడమే లక్ష్యంగా తన ప్రసంగాన్ని కొనసాగించారని ఆరోపించారు. ప్రజాధనంతో సభలు ఏర్పాటు చేసి ఆశీర్వాద సభను శాపనార్థాల సభగా మార్చారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నాడని రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. మోసంచేసే పార్టీని ఏ విధంగా రైతులు ఆశీర్వాదిస్తారని పేర్కొన్నారు. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి మూడు నెలల్లో ఎంపీ ఎలక్షన్లో నిలబడటం సిగ్గుచేటన్నా రు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మూడు లక్షల పెళ్లిళ్లు అయ్యాయని గుర్తు చేశారు. లబ్ధిదారులకు వడ్డీతో చెల్లించాలని డిమాండ్ చేశారు.

# హైటెక్ డ్రోన్ పోలీసింగ్.. గంజాయి సేవిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా



హైదరాబాద్, జులై 1 : మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పోలీసులు హైటెక్ డ్రోన్ పోలీసింగ్‌ను మరింత విస్తృతంగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో కట్టుది ట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. గంజాయి సేవించడం, మాదకద్రవ్యాల వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో కొంతమంది యువకులు గుంపులుగా చేరి గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో పోలీసులు కొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా అనుమానాస్పద ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అనుమానితుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. తాజాగా డ్రోన్ నిఘాలో భాగంగా ఓ ఆటోలో కూర్చుని గంజాయి సేవిస్తున్న కొందరు యువకులు పోలీసుల దృష్టికి వచ్చారు. డ్రోన్ ద్వారా అందిన ప్రత్యక్ష దృశ్యాలను పరిశీలించిన అధికారులు వెంటనే సంబంధిత పోలీసు బృందాలకు సమాచారం అందించారు. అలర్ట్ అయిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గంజాయి సేవిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకున్నారు. సాధారణంగా గుర్తించడం కష్టమయ్యే ప్రాంతాల్లో కూడా డ్రోన్ గస్తీ వల్ల నిఘా సాధ్యమవుతోందని అధికారులు చెబుతున్నారు. చెరువులు, పార్కులు, ఖాళీ ప్రదేశాలు, జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో పర్యవేక్షిస్తు న్నారు. మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన మల్కాజిగిరి పోలీసులు, డ్రోన్ టెక్నాలజీని సమర్థ వంతంగా వినియోగిస్తూ నేర చర్యలను మరింత బలోపేతం చేస్తున్నారు.

# కష్టపడితే తెలంగాణలో అధికారం మనదే



హైదరాబాద్ : కమల దళపతి నితిన్ నబీన్ తెలంగాణ రాష్ట్ర పర్యటన విజయవంతంగా ముగిసింది. కాషా య శ్రేణుల్లో నూతనుత్తేజాన్ని నింపింది. కాంగ్రె స్ రహిత తెలంగాణ సాకారమే లక్ష్యంగా పనిచే యాలని శ్రేణులకు నితిన్ నబీన్ పిలుపుని చ్చారు. 3 ముఖ్యమైన తీర్మానాలకు రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పెట్టుకున్న భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై దూకుడు పెంచేందుకు సిద్ధమైంది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నేతలను అడుగడు గునా నిలదీయాలని పార్టీ నిర్ణయించుకుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లో జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో రాజకీయ తీర్మానంలో భాగంగా తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన విధానాలు, ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలు, శాంతిభద్రతల క్షీణత వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు అండగా ఉండాలి : రాబోయే రోజుల్లో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేలా అనుసరించాల్సిన వ్యూహాలను ఖరారు చేస్తూ మొదటి తీర్మానం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనకు ధన్యవాదాలు తెలుపుతూ రెండో తీర్మానం ప్రవేశపెట్టారు. 12 ఏళ్ల సుపరిపాలనను కొనియాడుతూ కార్యవర్గం ఘనంగా విజయోత్సవ తీర్మానం ఆమోదించింది. తెలంగాణలోని రైతులకు అండగా ఉండాలని కాషాయ పార్టీ నిర్ణయించింది. ప్రజా సమస్యలపై ఉద్యమమే : రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం, రైతు భరోసా పెట్టుబడి సాయం సకాలంలో అందకపోవడం, పంట నష్టపరిహారం చెల్లింపుల్లో నిర్లక్ష్యం సాగునీటి కష్టాలపై ఈ తీర్మానంలో స్పష్టమైన కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ మూడు తీర్మానాలను ప్రధాన అస్త్రాలుగా చేసుకుని రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వంపై క్షేత్రస్థాయిలో ఉద్ధృతమైన పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించింది. కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ప్రతి గ్రామంలోనూ ప్రజాసమస్యలపై ఉద్యమించాలని బీజేపీ శ్రేణులకు నితిన్ నబీన్ పిలుపుని చ్చారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలి : జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి మూడు కార్పొరేషన్లతో పాటు వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగురవేయాలని బీజేపీ నిర్ణయించింది. కరీంనగర్ కార్పొరేషన్‌ను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవడాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని స్పష్టం చేసింది. తెలంగాణలో కష్టపడి పోరాడితే అధికారంలోకి రావడం తథ్యమని బీజేపీ అధిష్ఠానం భావిస్తోంది. నితిన్ నబీన్ సైతం ఆర్ఎస్ఎస్ పరివార్ క్షేత్రాల ప్రతినిధులతో నగరంలోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం కేశవ నిలయంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. తెలంగాణలో బీజేపీ ఆర్ఎస్ఎస్ అనుబంధం : ఈ సమన్వయ సమావేశంలో తెలంగాణ వ్యాప్తంగా ఆర్ఎస్ఎస్, బీజేపీ శ్రేణులను క్షేత్రస్థాయికి ఎలా తీసుకెళ్లాలనే దానిపై రోడ్‌మ్యాప్ రూపొందించారు. పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లో నివసిస్తున్న బీహార్ ఉద్యోగులు, స్థిరపడిన నివాసితులతో నితిన్ నబీన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి రాష్ట్రాల రాజకీయ పరిణామాలు, జాతీయస్థాయిలో బీజేపీ బలోపేతానికి బీహార్ ప్రజలు అందించాల్సిన మద్దతుపై ఆయన మాట్లాడారు. మొత్తంగా, ఈ వ్యూహాత్మక సమావేశాలు తెలంగాణలో బీజేపీ-ఆర్ఎస్ఎస్ బంధాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా రాబోయే ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. మూడు రోజుల పర్యటనలో నితిన్ నబీన్ ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర నాయకత్వం ఏమేరకు అమలు చేస్తుందో చూడాల్సి ఉంది.

# హైకోర్టులో బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై విచారణ ఫిర్యాదుదారుకు నోటీసులు



హైదరాబాద్ :బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. అనంతరం జులై 03వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఫిర్యాదుదారుకు నోటీసులు జారీ చేసింది. బండి భగీరథ్ పోక్సో కేసులో ఇప్పటికే అరెస్టై చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. పరీక్షల కోసం ఇటీవల వారంరోజులపాటు మధ్యంతర బెయిల్?పై విడుదల అయ్యారు. అనంతరం జూన్ 26న తిరిగి జైలుకి వెళ్లారు. మైనర్ బాలికపై లైంగిక ఆరోపణల నేపథ్యంలో పేట్ బషీరాబాద్ పోలీసులు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉంది. దర్యాప్తులో భాగంగా మొయినాబాద్‌లోని వెళ్లినప్పుడు అనన్య హౌస్ ఫామ్?హౌస్‌కు నిందితుడిని మే నెలలోనే తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. అక్కడ నేరం జరిగిన తీరు, అసలు డిసెంబరు 31వ తేదీన ఏం జరిగింది తదితర వివరాలన్నీ భగీరథ్ నుంచి సేకరించారు. దాదాపు గంటపాటు ఫామ్ హౌస్‌లో విచారణ చేసిన పోలీసులు కొన్ని వివరాలు రాబట్టారు. క్రైమ్ సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్ ఫామ్‌హౌస్‌కు అప్పటికే ఇతర వ్యక్తులు ఫామ్?హౌస్‌ను అద్దెకు తీసుకున్నారు. వారిని ఒక గదిలోకి పంపించి విచారణ పూర్తయ్యే వరకు బయటకు రావొద్దని పోలీసులు వారికి సూచించారు. డిసెంబరు 31కి మూడు రోజుల ముందు ఆ ఫామ్‌హౌస్‌ను భగీరథ్ స్నేహితు లు బుక్ చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించారు. ఆరోజు భగీరథ్, బాలికతో పాటు ఎవరెవరు ఫామ్‌హౌస్‌కి వచ్చారు అంతకుముందు పరిణామాలు, ఆ తర్వాత ఏం జరిగిందో వివరాలన్నీ సేకరించారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ అనంతరం వివరాలు రికార్డు : భగీరథ్‌తో కలిపి ఫామ్‌హౌస్‌కు మొత్తం ఏడుగురు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు.

# హైదరాబాద్ మణికొండలో ఈగల్ టీమ్ ఆకస్మిక దాడులు




మణికొండ(హైదరాబాద్) జూలై 1:

హైదరాబాద్ ఐటీ కారిడార్ పరిధిలోని మణికొండలో మాదకద్రవ్యాల నిరోధక విభాగానికి చెందిన 'ఈగల్ టీమ్') ఈ ( బుధవారం) ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో భాగంగా ఓ ప్రైవేట్ హోటల్‌లో బస చేసిన వ్యక్తిని హ్యాష్ ఆయిల్ (లిక్విడ్ గాంజా) విక్రయిస్తుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తమకు అందిన సమాచారం మేరకు మణికొ ండ పరిధిలోని సదరు ప్రైవేట్ హోటల్‌పై ఈగల్ టీమ్ సభ్యులు ఒక్కసారిగా మెరుపు దాడులు చేశారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. నిందితుడి నుంచి 9 గ్రాముల లిక్విడ్ హ్యాష్ ఆయిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ నిందితుడితో పాటు సీజ్ చేసిన హ్యాష్ ఆయిల్‌ను స్థానిక నార్సింగి పోలీసులకు అప్పగించారు. పట్టుబడ్డ వ్యక్తి డ్రగ్స్ విక్రేతా లేక ఏజెంటా అనే కోణంలో నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# బైక్ దొంగతనాల ముఠా అరెస్ట్.. 5 ద్విచక్ర వాహనాల స్వాధీనం

హైదరాబాద్, జులై 1: బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు పాత నేరస్థులను అరెస్ట్ చేసిన పోలీసులు.. రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు సీఐ నాగేశ్వరరావు తెలిపారు. శివరాంపల్లి పిల్లర్ నంబర్ 295 వద్ద రాయల్ ఎన్‌ఫీల్డ్ దొంగతనంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సీసీటీవీ కెమెరాల ఆధారంగా దొంగలను అత్తాపూర్ పోలీసులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో మహమ్మద్ షానవాజ్, మహమ్మద్ మొయిజ్ మోహియుద్దీన్ ఉన్నారు. పరారీలో ఉన్న శాస్త్రీపురానికి చెందిన నూర్, ఫర్హాన్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. వీరంతా జల్సాలు, చెడు వ్యసనాల కోసమే బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. స్వాధీనం చేసుకున్న వాటిలో రాయల్ ఎన్‌ఫీల్డ్, సుజుకి బర్గ్‌మన్, యాక్టివా వాహనాలు ఉన్నాయి. అరెస్ట్ అయిన వారు గతంలోనూ పలు కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

# క్యూర్‌లో పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 7 చోట్ల స్థలాలు గుర్తింపు



హైదరాబాద్ :ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. క్యూర్? పరిధిలో స్థలాల ఎంపిక ప్రక్రియను అధికారులు వేగవం తం చేశారు. ఇప్పటివరకు 7 ప్రాంతాలను ఖరారు చేయగా మిగిలిన ప్రాంతాలకు సంబం ధించి భూమిని గుర్తించే పనిలో యంత్రాంగం చురుకుగా నిమగ్నమై ఉంది. వివాదాల్లేని భూము లను గుర్తించాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అధికారులు అత్యంత జాగ్రత్తతో వ్యవహరిస్తు న్నారు. అందుబాటులో ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్నారు. రెవెన్యూ అధికారులతో సంప్రదింపులు చేసి క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించడంతో పాటు సంబంధిత సిబ్బందితో సంప్రదింపులు జరుపుతూ క్షేత్రస్థాయి పరిశీలనలు చేస్తున్నారు. అయితే కొన్ని స్థలాల విషయంలో ఇప్పటికే స్పష్టత వచ్చినట్లు తెలిసింది. ఈ వారం రోజుల్లో అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన సమగ్ర నివేదిక సిద్ధమయ్యే అవకాశం ఉంది. మరోవైపు క్యూర్? పరిధిలో పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపా రు. దీనికి సంబంధించి జులై మొదటి వారంలో ఇళ్లకు సంబంధించిన బ్రోచర్?ను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. సచివాలయంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ పేదల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రస్తుతం వారు నివసిస్తున్న ప్రాంతాల సమీపంలోనే నియోజకవర్గం యూనిట్?గా ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. ఈ ఏడాది క్యూర్? పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రయోగాత్మకంగా తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున నిర్మిస్తామని వెల్లడించారు. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో 20 చోట్ల స్థలాలను గుర్తించామన్నారు. ప్రతి స్థలానికి సంబంధించిన ప్రణాళికలు, డిజైన్లు, నిర్మాణ నమూనాలను సిద్ధం చేస్తాం. రూ. కోట్లు విలువ చేసే భూముల్లో ఇళ్లను నిర్మిస్తున్నాం. అన్ డివైడెడ్ షేర్ కింద మహిళలకు వాటా కల్పిస్తూ ఆ భాగాన్ని వారి పేరున రిజిస్ట్రేషన్? చేస్తాం. రూ.కోట్లు విలువ చేసే భూముల్లో ఇళ్లను నిర్మిస్తున్నాం. అన్ డివైడెడ్ షేర్ కింద మహిళలకు వాటా కల్పిస్తూ ఆ భాగాన్ని వారి పేరున రిజిస్ట్రేషన్ చేస్తాం. .

# బుడ్డోడిని తొలి బంతికే ఇంటికి పంపిస్తా..




తొడగొట్టి మరీ సవాల్ చేసిన వైభవ్ దోస్త్..!

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ప్రారంభం కానున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ముందు మైదానం వెలుపల మాటల యుద్ధం మొదలైంది. ఐర్లాండ్ పర్యటనలో ఊహించని పరాభవాన్ని మూటగట్టుకున్న టీమిండియా, ఇప్పుడు ఇంగ్లాండ్ గడ్డపై సత్తా చాటాలని పట్టుదలగా ఉండగా, ప్రత్యర్థి బౌలర్ జోఫ్రా ఆర్చర్ విసిరిన సవాలు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఐర్లాండ్ చేతిలో ఘోర పరాభవం.. ఇంగ్లాండ్ టూర్‌లోనైనా మారేనా?ఇటీవలే ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను టీమిండియా 0-2 తేడాతో క్లీన్‌స్వీప్ అయి తీవ్ర నిరాశలో మునిగిపోయింది. పసికూన చేతిలో దారుణంగా ఓడిపోయిన కసితో ఇంగ్లాండ్‌లో అడుగుపెట్టిన భారత జట్టు, రేపటి నుంచి ప్రారంభం కానున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తలపడనుంది. చెస్టర్ లీ స్ట్రీట్‌లోని రివర్ సైడ్ గ్రౌండ్ వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగబోతోంది. ఐర్లాండ్ పర్యటనలో భారత జట్టును బ్యాటింగ్ వైఫల్యాలు తీవ్రంగా వేధించాయి. ఇంగ్లాండ్ లాంటి బలమైన జట్టుపై కూడా అదే తరహా ఆటతీరును ప్రదర్శిస్తే మరో సిరీస్ కూడా చేజారిపోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. 2వ మ్యాచ్ కూడా..పోతూపోతూ ప్రపంచ రికార్డుతో గర్జించిన పాక్ ప్లేయర్..!యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కేనా?

ఐర్లాండ్ పర్యటనలోనే యువ తుఫాన్, సంచలన బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి జట్టులో అవకాశం ఇచ్చి ఉంటే కనీసం ఒక్క మ్యాచ్ అయినా గెలిచేవాళ్లమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, రేపటి నుంచి జరగబోయే ఇంగ్లాండ్ సిరీస్‌లోనైనా అతనికి తుది జట్టులో స్థానం కల్పిస్తారా అనేది ప్రస్తుతం పెద్ద మిస్టరీగా మారింది. ఎందుకంటే, సీనియర్ ఆటగాళ్ల వైపే మొగ్గు చూపుతామని ఇప్పటికే జట్టు యాజమాన్యం స్పష్టం చేసిన నేపథ్యంలో, వైభవ్ సూర్యవంశీ తొలి టీ20 ఆడటం దాదాపు కష్టమనే సంకేతాలు అందుతున్నాయి.తొలి బంతికే అవుట్ చేస్తా.. ఆర్చర్ సంచలన హెచ్చరిక..!ఈ ఉత్కంఠభరిత వాతావరణం మధ్య, ఇంగ్లాండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ మైండ్ గేమ్ మొదలుపెట్టాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు తరపున ఆడినప్పుడు తన సహచరుడైన వైభవ్ సూర్యవంశీపై ఆర్చర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐర్లాండ్ పర్యటనలో ఎదురైన ఘోర పరాజయం తర్వాత, భారత జట్టు ఖచ్చితంగా వైభవ్‌కు తుది జట్టులో అవకాశం ఇస్తుందని తాను భావిస్తున్నట్లు చెప్పాడు. ఒకవేళ అతనికి గనుక అవకాశం ఇస్తే, తొలి టీ20 మ్యాచ్‌లో తాను వేసే మొదటి బంతికే అతన్ని అవుట్ చేస్తానంటూ ఆర్చర్ తీవ్రంగా హెచ్చరించాడు.బలహీనతలు తెలుసు.. క్రీజులో ఉంటే మ్యాచ్ వన్ సైడే..!

ఐపీఎల్ సమయంలో వైభవ్ సూర్యవంశీతో కలిసి ఆడినందువల్ల అతని బలహీనతలు తనకు బాగా తెలుసని ఆర్చర్ పేర్కొన్నాడు. అతనికి ఎలాంటి బౌలింగ్ వేయాలి, ఎలాంటి బౌన్సర్లు విసరాలి, ఎంత త్వరగా పెవిలియన్‌కు పంపాలో తనకు పూర్తి అవగాహన ఉందని సవాలు విసిరాడు. అయినప్పటికీ, వైభవ్ తొలి మ్యాచ్ ఆడాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపాడు. ఒకవేళ వైభవ్ క్రీజులో గనుక కుదురుకుంటే మ్యాచ్ ఏకపక్షంగా మారిపోతుందని, అందుకే అతన్ని త్వరగా ఔట్ చేయడానికి అన్ని వ్యూహాలతో

# వాహనదారులకు శుభవార్త.. తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు.. ! ఎప్పుడంటే..?

ముడి చమురు ధరలు భారీగా పడిపోతున్నాయి. అమెరికా-ఇరాన్ యుద్ధం క్రమంలో క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరిగిపోయాయి. బ్యారెల్ ధర ఏకంగా 150 డాలర్లకు మించి చేరుకుంది. అయితే అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం చోటుచేసుకోవడం, హర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకోవడంతో ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. ఇప్పుడు బ్యారెల్ ధర ఏకంగా 70 డాలర్ల కంటే దిగువకు చేరుకుంది. భారత్ ఎక్కువగా విదేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటుంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడంతో దేశంలో పెట్రోల్,డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం గత నెలలో పెంచింది. లీటర్ పెట్రోల్, డీజిల్‌పై రూ.7.5 శాతం మేర పెంచింది. ఇది సామాన్యులపై పెద్ద భారంగా చెప్పవచ్చు.పడిపోయిన ముడి -అయితే ప్రస్తుతం ముడి చమురు ధరలు భారీగా పడిపోయాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి.




క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గడం వల్ల చమురు కంపెనీలపై కూడా ఒత్తిడి తగ్గింది. దీంతో చమురు కంపెనీలు నష్టాల నుంచి కొలుకుంటున్నాయి. భారత్ దిగుమతి చేసుకునే క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 68.86 డాలర్లకు చేరుకుంది. యుద్ధం తర్వాత ధరలు 70 డాలర్ల కంటే దిగువకు పడిపోవడం ఇదే తొలిసారి అని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మార్చి 23న బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 157 డాలర్లకు చేరుకుని ఆల్ టైం రికార్డ్ నమోదు చేసింది. ఆ తర్వాత ఇప్పుడు 56 శాతం కంటే ఎక్కువ తగ్గాయి. దీంతో ప్రభుత్వ రంగ చమురు కంపెనీలకు పెద్ద ఊరట కలిగింది.

పెట్రోల్ ధరలు తగ్గుతాయా..?

క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గడంతో ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు లీటర్ పెట్రోల్ పై రూ. 5 నుంచి రూ.6 వరకు లాభం పొందుతున్నాయి. అయితే డీజిల్ పై మాత్రం రూ.8 నుంచి రూ.10 మేర నష్టాన్ని చవిచూస్తున్నాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలను ఒకేసారి తగ్గించేందుకు కంపెనీలు ముందడుగు వేయడం లేదు. ముడి చమురు ధరలు ఎక్కువగా ఉన్న సమయంలో కేంద్రం ఇంధన ధరలను తగ్గించలేదు. దీంతో కంపెనీలపై ఈ భారం పడింది. ఇప్పుడు ఆ నష్టాల నుంచి బయటకు రావడానికి కొంత సమయం పట్టే అవకాశముంది. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గేందుకు మరికొన్ని రోజుల సమయం పట్టే అవకాశముంది. పరిస్థితులు చక్కబడితే వచ్చే నెలలో ధరలు దిగొచ్చే అవకాశముంది.

# ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌తో హింట్ ఇచ్చిన వైభవ్..

'ఆ ఎమోజీ' వెనుక అసలు కథ ఇదేనా!



: భారత క్రికెట్ చరిత్రలో బుధవారం (జూలై 1, 2026) ఒక అరుదైన మైలురాయిగా నిలిచిపోయే అవకాశం కనిపిస్తోంది. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న మొదటి టీ20 మ్యాచ్‌తో ఒక సరికొత్త రికార్డు నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. చేస్టర్-లే-స్ట్రీట్ మైదానం నుంచి వస్తున్న వార్తలను బట్టి చూస్తే, కేవలం 15 ఏళ్ల వయసులోనే యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ భారత సీనియర్ జట్టు తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టే అవకాశం ఉంది. ఇదే కనుక నిజమైతే, భారత క్రికెట్ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో బ్లూ జెర్సీ ధరించిన ప్లేయర్‌గా వైభవ్ సరికొత్త రికార్డు సృష్టిస్తాడు. ఈ అరంగేట్రంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో విపరీతమైన చర్చ నడుస్తోంది.నిజానికి ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ సంచలన ప్రదర్శన చేశాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగి ఏకంగా 776 పరుగులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. దాంతో అతనికి టీమిండియాలో చోటు దక్కింది. ఐర్లాండ్ పర్యటనలోనే వైభవ్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇస్తాడని అందరూ ఆశించారు. కానీ, అక్కడ జరిగిన రెండు టీ20 మ్యాచ్‌లలోనూ మేనేజ్‌మెంట్ అతడిని బెంచ్‌కే పరిమితం చేసింది. దురదృష్టవశాత్తూ టీమిండియా ఆ రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయింది. దాంతో ఫ్యాన్స్, మాజీ క్రికెటర్లు టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయంపై తీవ్రంగా మండిపడ్డారు. వైభవ్‌కు అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేదంటూ, ఇంగ్లాండ్ సిరీస్‌లోనైనా అతడిని మొదటి మ్యాచ్ నుంచే ఆడించాలని డిమాండ్లు గట్టిగా వినిపించాయి.మ్యాచ్‌కు ఒక రోజు ముందు అంటే మంగళవారం (జూన్ 30) జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు వైభవ్ డెబ్యూ గురించే ఎక్కువ ప్రశ్నలు ఎదురయ్యాయి. అయితే, అయ్యర్ ఇచ్చిన సమాధానాలు చూస్తే వైభవ్ మరికొంత కాలం వేచి చూడక తప్పదనే సంకేతాలు కనిపించాయి. శ్రేయస్ అయ్యర్ మాట్లాడిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. కోచ్, కెప్టెన్, మేనేజ్‌మెంట్ యంగ్ టాలెంటును తొక్కేస్తున్నారంటూ నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా తమ ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సాధారణంగా మ్యాచ్‌కు ఒక రోజు ముందే ఎవరు తుది జట్టులో ఉంటారో ప్రకటించే అలవాటు భారత క్రికెట్‌లో చాలా అరుదుగా జరుగుతుంది కాబట్టి, కెప్టెన్ అయ్యర్ కూడా విషయాన్ని రహస్యంగా ఉంచి ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

శ్రేయస్ అయ్యర్ ప్రెస్ కాన్ఫరెన్స్ తర్వాత అభిమానుల్లో కాస్త నిరాశ ఆవహించినప్పటికీ, మంగళవారం రాత్రి వైభవ్ సూర్యవంశీ స్వయంగా చేసిన ఒక ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ మళ్లీ అందరిలో కొత్త ఆశలు రేకెత్తించింది. ఇంగ్లాండ్ టూర్‌లో దిగిన కొన్ని అద్భుతమైన ఫోటోలను వైభవ్ సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఆ ఫోటోలకు క్యాప్షన్‌గా గ్రేట్‌ఫుల్ అని రాస్తూ, పక్కన ఒక ఇసుక గడియారం ఎమోజీని ఉంచాడు. సోషల్ మీడియా భాషలో ఈ ఎమోజీకి మయం ఆసన్నమైంది లేదా పెద్ద

# గృహ బీమా తీసుకోవడం మంచిదేనా..? ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి..?



చాలామంది తమ సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు డబ్బులు పొదుపు చేసుకుంటూ ఉంటారు. తమ కష్టార్జితం మొత్తాన్ని కూడబెట్టుకుంటూ ఉంటారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణానికి అయ్యే మెటిరీయల్ ఖర్చులు పెరుగుతున్న క్రమంలో సొంతిల్లు నిర్మాణానికి అదనపు ఖర్చు అవుతుంది. దీంతో పొదుపు చేసుకున్న డబ్బులు సరిపోకపోవడం వల్ల బ్యాంకుల నుంచి హోమ్ లోన్లు తీసుకుంటున్నారు. హోమ్ లోన్లకు వడ్డీ రేటు చాలా తక్కువగా ఉంటుంది. దీంతో చాలామంది ఈ లోన్లను తీసుకుంటూ ఉంటారు. అయితే హోమ్ లోన్ తీసుకున్నప్పుడు ఇంటికి బీమా తీసుకోవడం అవసరమా.. లేదా అనే విషయాలు తెలుసుకుందాం.హోమ్ ఇన్స్యూరెన్స్ ఎలా పనిచేసుంది..?గృహ బీమా అనేది చాలా ఉపయోగపడుతుంది. రుణ గ్రహీతకు ఏదైనా లపడకుండా ఇది కాపాడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిగిలిన రుణాన్ని బీమా సంస్థ బ్యాంకులకు చెల్లిస్తుంది. దీని వల్ల ఈఎంఐ చెల్లించే చింతను తొలగిస్తుంది. లోన్ తీసుకున్న వ్యక్తి చనిపోతే బీమా సంస్థ మిగిలిన హోమ్ భూకంపాలు లాంటి ప్రమాదాల వల్ల మీ ఇంటికి హాని జరిగితే బీమా వర్తిస్తుంది.ఎప్పుడు తీసుకోవాలి..?రుణ తీసుకున్న వ్యక్తి పేరుపై ఎలాంటి లైఫ్ ఇన్స్యూరెన్స్ లేని సమయంలో గృహ బీమా అనేది తీసుకోవాలి. ఒకవేళ రుణం పొందిన వ్యక్తికి జీవిత బీమా ఉంటే హోమ్ ఇన్స్యూరెన్స్ అనేది ముఖ్యం కాదు. ఇక మీ కుటుంబాన్ని మీరు ఒక్కరే పోషిస్తుంటే గృహ బీమా అనేది తీసుకోవాలి. ఇక గృహ బీమా ప్రీమియం విషయానికొస్తే.. ప్రీమియంను ఒకేసారి చెల్లిస్తారు. ఒక్కోసారి వార్షికంగా చెల్లిస్తారు. కొన్నిసార్లు బ్యాంకులు దీనిని గృహ రుణానికి జోడించి ఈఎంఐతో పాటు క్రమంగా చెల్లించేలా చేస్తాయి.


# ముంబైకి గుడ్‌బై.. బెంగళూరుకు హార్దిక్ పాండ్యా!



భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన క్రికెట్ కెరీర్‌లో కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఇకపై బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జూజు)ను తన శాశ్వత శిక్షణా కేంద్రంగా మార్చుకునే ఉద్దేశంతో బెంగళూరుకు మకాం మార్చినట్లు సమాచారం. దీంతో బీసీసీఐ అత్యాధునిక శిక్షణా కేంద్రాన్ని శాశ్వత ప్రాక్టీస్ బేస్‌గా ఎంచుకున్న తొలి భారత క్రికెటర్‌గా హార్దిక్ నిలవనున్నాడు. సాధారణంగా భారత జట్టు కేంద్ర ఒప్పందం కలిగిన ఆటగాళ్లు గాయాల పునరావాసం, ఫిట్‌నెస్ పరీక్షలు లేదా జాతీయ శిబిరాల సమయంలో మాత్రమే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఉపయోగిస్తారు. అయితే హార్దిక్ మాత్రం తన కెరీర్‌లో మిగిలిన కాలమంతా అక్కడే శిక్షణ పొందాలని నిర్ణయించుకున్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.గుజరాత్‌లోని బరోడాకు చెందిన హార్దిక్ గత పదేళ్లుగా ప్రధానంగా ముంబైలో నివసిస్తూ, తన ఐపీఎల్ జట్టు ముంబై ఇండియన్స్ శిక్షణా కేంద్రంలో సాధన చేసేవాడు. అయితే ప్రస్తుతం క్వాడ్రిసెప్స్ గాయం నుంచి కోలుకుంటున్న అతను గత ఆరు నెలలుగా బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లోనే ఎక్కువ సమయం గడుపుతున్నాడు. ఈ క్రమంలో కేంద్రానికి సమీపంలో నగర శివార్లలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని శాశ్వతంగా అక్కడే నివసించడం ప్రారంభించినట్లు తెలుస్తోంది. ముంబైలోని లోయర్ పరేల్ నివాసం నుంచి ప్రతిరోజూ శిక్షణ కేంద్రానికి వెళ్లడం అసౌకర్యంగా మారడంతో బెంగళూరుకు మారాలని హార్దిక్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. కేంద్ర ఒప్పందం కలిగిన ఆటగాడిగా గాయాల నిర్వహణ, ఫిట్‌నెస్ పర్యవేక్షణ, నైపుణ్యాభివృద్ధి, పునరావాసం వంటి అన్ని సదుపాయాలు ఒకేచోట అందుబాటులో ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శిక్షణతో పాటు బయట కూడా సాధన కొనసాగించేందుకు హార్దిక్ తన సొంత ఫిజియోథెరపిస్ట్‌తో పాటు వ్యక్తిగత స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ సేవలను వినియోగించనున్నాడు. అలాగే నెట్ బౌలర్లతో ప్రత్యేకంగా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసే సమయంలో వారికి తన సొంత ఖర్చుతో పారితోషికం చెల్లిస్తున్నట్లు కూడా సమాచారం. ప్రస్తుతం హార్దిక్ పునరావాస ప్రక్రియ కొనసాగుతోంది.

# ఉన్నపళంగా పాత బంగారం అమ్మేస్తున్న భారతీయులు

రికార్డు స్థాయికి చేరిన తర్వాత బంగారం ధరలు తగ్గుముఖం పట్టడంతో దేశవ్యాప్తంగా అనేక కుటుంబాలు తమ వద్ద ఉన్న పాత బంగారు ఆభరణాలను విక్రయించి నగదుగా మార్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ధరలు మరింత తగ్గే అవకాశం ఉందనే అంచనాల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న అధిక ధరలను సద్వినియోగం చేసుకోవాలని చాలామంది భావిస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (×దీజీూ) గణాంకాల ప్రకారం.. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారతీయ కుటుంబాలు దాదాపు 50 టన్నుల పాత బంగారాన్ని విక్రయించాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 43 శాతం అధికం. బంగారం ధరలు గరిష్ఠ స్థాయికి చేరిన సమయంలో లాభాలను పొందేందుకు ప్రజలు పెద్దఎత్తున అమ్మకాలకు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.ఈ ఏడాది ప్రారంభంలో బంగారం ధరలు చరిత్రాత్మక గరిష్ఠ స్థాయికి చేరగా, ఇటీవల అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో కొంత తగ్గాయి. ప్రస్తుతం ధరలు ఇంకా అధికంగానే ఉన్నప్పటికీ, భవిష్యత్తులో మరింత తగ్గవచ్చనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగంలో లేని పాత ఆభరణాలను విక్రయించి నగదు పొందాలని అనేక కుటుంబాలు నిర్ణయించుకుంటున్నాయి. ఐబీజేఏ జాతీయ కార్యదర్శి సురేంద్ర మెహతా మాట్లాడుతూ.. అధిక ధరలను లాభంగా మార్చుకునేందుకు వినియోగదారులు



ముందుకు వస్తున్నారని తెలిపారు. ధరలు మరింత తగ్గే అవకాశం ఉందనే భావన కూడా అమ్మకాలకు ప్రధాన కారణంగా మారిందన్నారు.పాత బంగారం విక్రయాలు పెరగడంతో దేశంలోని బంగారం రీసైక్లింగ్ పరిశ్రమకు కూడా ఊతం లభిస్తోంది. గృహాల్లో నిరుపయోగంగా ఉన్న ఆభరణాలను సేకరించి వాటిని శుద్ధి చేసి మళ్లీ ఆభరణాల తయారీదారులకు సరఫరా చేస్తున్నారు. ముత్తూట్ ఎగ్జిమ్ సంస్థ తన గోల్డ్ పాయింట్ల నెట్‌వర్క్‌లో పాత బంగారం లావాదేవీలు 40 శాతం పెరిగినట్లు వెల్లడించింది. వినియోగదారులు పారదర్శకమైన వ్యవస్థీకృత మార్గాల్లో బంగారాన్ని విక్రయించేందుకు ఆసక్తి చూపుతున్నారని సంస్థ సీఈఓ కీయుర్ షా పేర్కొన్నారు.ప్రపంచంలో అత్యధికంగా బంగారం వినియోగించే దేశాల్లో భారత్ ఒకటి. అయితే దేశ అవసరాల్లో అధిక భాగం దిగుమతుల ద్వారానే తీరుతోంది. ప్రస్తుతం రీసైకిల్ అయ్యే బంగారం పరిమాణం పెరగడం వల్ల దిగుమతులపై ఆధారపడటం కొంత మేర తగ్గే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. భారతీయ కుటుంబాల వద్ద సుమారు 30 వేల టన్నుల బంగారం నిల్వ



## వామ్మో.. బిగ్ బాస్?కా..? వెళ్లే ఓపిక నాకు లేదు.. యంగ్ హీరోయిన్..

బుల్లితెర మెగాస్టార్ ప్రభాకర్ కుమార్తె దివిజ ప్రభాకర్ వెంకటరామయ్య గారి తాలూకా చిత్రంతో తెలుగు సినిమాకు కథానాయికగా పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న దివిజ, తన సినీ ప్రయాణం, ఆకాంక్షలు, వ్యక్తిగత ఆసక్తుల గురించి చెప్పుకొచ్చారు. చిన్నతనంలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించినప్పటికీ, అప్పుడు నటన పట్ల అంతగా ఆసక్తి లేదని దివిజ అన్నారు. “పొద్దున్నే లేపటోళ్లు, ఏదో తీసుకెళ్లటోళు ” అనే భావన ఉండేదని ఆమె సరదాగా చెప్పారు. అయితే, కోవిడ్ సమయంలో యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించిన తర్వాత కెమెరా ముందు తాను అనుభవించిన ఉత్సాహం, జోష్ మరెక్కడా పొందలేదని వివరించారు. నటి కావాలనేది తన సొంత నిర్ణయమని, తన తండ్రి ప్రభాకర్ మొదట్లో తాను డాక్టర్ కావాలని కోరుకున్నప్పటికీ, ఇప్పుడు తాను ఆయన కెరీర్ మార్గంలోకి వచ్చినందుకు సంతోషంగా ఉన్నారని దివిజ తెలిపారు. సినీ పరిశ్రమలో ఒడిదుడుకులు ఉంటాయని, హిట్ అయితే పర్వాలేదు కానీ లేకపోతే ఇబ్బందులు తప్పవని తెలుసునని, అయితే తన తండ్రికి ఇండస్ట్రీ గురించి పూర్తి అవగాహన ఉండటం వల్ల ఆయన మద్దతు తనకు ఉంటుందని దివిజ ధీమా వ్యక్తం చేశారు. “నా డాడ్ ఎవ్రీథింగ్. సో, అలాంటి సపోర్ట్ నాకు ఉన్నప్పుడు నాకు ఏం భయం లేదండి” అని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం తెలుగులో హీరోయిన్ల కొరత గురించి అడిగినప్పుడు, తన పని ప్రేక్షకులకు నచ్చితే అవకాశం వస్తుందని అన్నారు.

దివిజ డ్యాన్స్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించగా, తన సోదరుడిలాగే తాను కూడా డ్యాన్స్ చేయగలనని, తన మొదటి సినిమాకే ఇంత బాగా చేస్తున్నందుకు ప్రశంసలు అందుకుంటున్నానని పేర్కొన్నారు. తెలుగుతో పాటు తమిళంలో కూడా అరంగేట్రం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఏడాదిలోనే ఆ చిత్రం విడుదల అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమాలతో పాటు తన తల్లిదండ్రులతో కలిసి యూట్యూబ్ వీడియోలు చేస్తూనే ఉంటానని, జనాలను ఎంటర్‌టైన్ చేయడమే తమ లక్ష్యమని చెప్పారు.

బిగ్ బాస్ ఆఫర్ వచ్చిందని, అయితే తాను ఆ షోకు వెళ్లనని దివిజ వెల్లడించారు. “అది నా వల్ల కాదండి. అన్ని రోజులు అంతంత ఆడి అదంతా నా వల్ల కాదు. దానికి చాలా ఓపిక, కృషి ఉండాలి. నాకు అంత ఓపిక అస్సలు లేదు” అని తన నిర్ణయాన్ని వివరించారు. సమంత నటించిన మా ఇంటి బంగారం వంటి లేడీ ఓరియెంటెడ్ సినిమా వస్తే కచ్చితంగా చేస్తానని, అలాంటి మంచి సినిమాను ఎవరూ వదులుకోరని తెలిపారు. తన అభిమాన నటుల విషయానికి వస్తే, రామ్ చరణ్, నాని తన ఫేవరెట్ హీరోలని దివిజ చెప్పారు. రామ్ చరణ్ రంగస్థలం తన ఆల్ టైమ్ ఫేవరెట్ అని, అలాగే నాని జెర్సీ కూడా తనకిష్టమైన సినిమా అని అన్నారు. హీరోయిన్లలో సౌందర్య, సోనాలి బింద్రే అంటే చాలా ఇష్టమని, వారి

## టాలీవుడ్‌కి గుడ్ బై చెప్పేసిన ఈ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.

ఈ ఫొటోలో ఉన్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.? ఒకప్పుడు ఆమె తెలుగులో స్టార్ హీరోయిన్. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి అలరించింది. బడా హీరోల సరసన నటించి తనకంటూ మంచి క్రేజ్ సంపాదించుకుంది. కానీ కొన్నాళ్లుగా హిందీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంటుంది. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అమ్మడు. స్టార్ హీరోల సరసన సినిమాలు చేసినా కూడా ఈ అమ్మడికి అంతగా అవకాశాలు అందుకోలేకపోయింది.దాంతో బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ వరుసగా సినిమాలు చేసింది కానీ అక్కడ కూడా మెప్పించలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ సినిమాలకు గుడ్ బై చెప్పనుందని టాక్ వినిపిస్తుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ తాప్సీ. ఒకప్పుడు తెలుగులో రవితేజ, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి స్టార్ డమ్ అందుకుంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే హిందీ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.దాంతో బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ వరుసగా సినిమాలు చేసింది కానీ అక్కడ కూడా మెప్పించలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ సినిమాలకు గుడ్ బై చెప్పనుందని టాక్ వినిపిస్తుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ తాప్సీ. ఒకప్పుడు తెలుగులో రవితేజ, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి స్టార్ డమ్ అందుకుంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే హిందీ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.అక్కడ వరుసగా సినిమాలు చేసింది. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంది. లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు పెట్టింది పేరుగా గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. కేవలం గ్లామర్ తోనే కాదు నటనతోనూ మెప్పించింది ఈ బ్యూటీ. ఇదిలా ఉంటే తాప్సీ సినిమాలకు గుడ్ బై చెప్పనుందని బీ టౌన్‌లో టాక్ వినిపిస్తుంది. ఈ వార్తల్లో నిజమెంత అన్నది తెలియదు కానీ బాలీవుడ్ లో ఈ న్యూస్ తెగ వైరల్ అవుతుంది.అక్కడ వరుసగా సినిమాలు చేసింది. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంది. లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు పెట్టింది పేరుగా గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. కేవలం గ్లామర్ తోనే కాదు నటనతోనూ మెప్పించింది ఈ బ్యూటీ. ఇదిలా ఉంటే తాప్సీ సినిమాలకు గుడ్ బై చెప్పనుందని బీ టౌన్‌లో టాక్ వినిపిస్తుంది. ఈ వార్తల్లో నిజమెంత అన్నది తెలియదు కానీ బాలీవుడ్ లో ఈ న్యూస్ తెగ వైరల్ అవుతుంది.ఇటీవలే ఈ ముద్దుగుమ్మ అస్సి అనే సినిమా చేసింది. ఈ సినిమా తప్ప మరో సినిమా అనౌన్స్ చేయలేదు తాప్సీ. అలాగే ఎక్కడా కూడా పెద్దగా కనిపించడం లేదు.. సోషల్ మీడియాలోనూ పెద్దగా హడావిడి చేయడం లేదు. దాంతో తాప్సీ సినిమాలకు గుడ్ బై చెప్పనుందని జోరుగా ప్రచారం జరిగింది. కానీ ఇటీవల బాలీవుడ్ లో ఒకటి రెండు సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించారు. వరుసగా సినిమాలు చేయకుండా ఆచితూచి సినిమాలు చేస్తుంది తాప్సీ. తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ ఆమెది ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.






## లెనిన్ ట్రైలర్ వచ్చేసింది..

అక్కినేని యంగ్ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ లెనిన్. ఈ సినిమా పై అక్కినేని అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ సారి లెనిన్ తో అఖిల్ హిట్ కొట్టేలా కనిపిస్తున్నాడు. అచ్చం హాలీవుడ్ హీరోల ఉండే హ్యాండ్సమ్ హీరో.. అయినా కూడా అఖిల్‌కు ఇప్పటి వరకు ఒక్క సాలిడ్ హిట్ పడలేదు. చేసిన సినిమాలన్నీ వరుస డిజాస్టర్స్ గా నిలిచాయి. వాటిలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ పర్లేదు అనిపించినా మిగతా సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద పరాజాయాన్ని మూటగట్టుకున్నాయి. ఇక ఎన్నో అంచనాల నడుమ వచ్చిన ఏజెంట్ కూడా దారుణంగా డిజాస్టర్ కావడం అఖిల్ అభిమానులను నిరాశకు గురి చేసింది. మొదటి సినిమా మొదలుకొని ఒక్కటంటే ఒక్క సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అందుకోలేదు. దాంతో లెనిన్ సినిమా పై అక్కినేని అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.లెనిన్ సినిమాకు మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో కిరణ్ అబ్బవరం నటించిన వినరో భాగ్యం విష్ణు సినిమాకు దర్శకత్వం వహించాడు మురళీ. ఇక లెనిన్ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తుంది. తాజాగా లెనిన్ సినిమా నుంచి ట్రైలర్ ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ సినిమా పై అంచనాలను పెంచేసింది. లెనిన్ సినిమాలో అఖిల్ మాస్ అవతార్ లో కనిపించనున్నాడు.గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. అలాగే అఖిల్ యాక్టింగ్ కూడా ఆకట్టుకుంది. అలాగే ఈ సినిమాలో శివాజీ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ ట్రైలర్ ఆకట్టుకుంది. లెనిన్ సినిమాకు తమన్ సంగీతాన్ని అందించారు. అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. జులై 10న ఈ సినిమా గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. లెనిన్ ట్రైలర్ పై మీరూ ఓ లుక్కేయండి.

## నారా వారి ఇంట వారసుడు.. తండ్రైన హీరో రోహిత్





నారా వారి ఇంట పండగ వాతావరణం నెలకొంది. టాలీవుడ్ హీరో నారా రోహిత్ తండ్రిగా ప్రమోషన్ పొందారు. ఆయన భార్య శిరీష పండంటి మగబిడ్డకు జన్మనిచ్చినట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. దీంతో నారా రోహిత్, శిరీష దంపతులకు అభిమానులు, సన్నిహితులు, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. గతేడాది అక్టోబర్ 30న నారా రోహిత్, శిరీష పెద్దల సమక్షంలో మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. వీరిద్దరిది ప్రేమ వివాహం. పెళ్లితో కొత్త జీవితాన్ని ప్రారంభించిన కొద్ది నెలల్లోనే ఈ దంపతుల జీవితంలోకి సరికొత్త అతిథి అడుగుపెట్టాడు.ఇదిలా ఉంటే..'ప్రతినిధి 2ః చిత్రంలో వీరిద్దరూ కలిసి హీరో హీరోయిన్లుగా నటించారు. శిరీషకు ఇది మొదటి సినిమా. ఈ మూవీ షూటింగ్ సమయంలో ఏర్పడిన పరిచయం కాస్తా ప్రేమగా మారింది. పెద్దల అంగీకారంతో అక్టోబర్ 2024లో నిశ్చితార్థం చేసుకోగా, ఆ తర్వాత ఇరు కుటుంబసభ్యుల సమక్షంలో ఘనంగా పెళ్లి పీటలెక్కారు. వీరి వివాహ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు పెద్దలుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇప్పుడు వారసుడి రాకతో నారా రోహిత్ ఇంట ఆనంద క్షణాలు వ్యక్తమవుతున్నాయి.నారా రోహిత్ సినీ ప్రయాణం..టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోగా



## సినిమాల వల్ల నాకు రూపాయి లాభం లేదు

ఈ మధ్య కాలంలో చాలా మంది ముద్దుగుమ్మలు ఇటీవల హీరోల రేంజ్ లో రెమ్యునరేషన్ అందుకుంటున్నారు. చాలా మంది హీరోలను మించి రెమ్యునరేషన్స్ అందుకుంటున్న భామలు ఉన్నారు. ప్రస్తుతం పాన్ ఇండియా రేంజ్ లో సినిమాలు విడుదలవుతున్న నేపథ్యంలో హీరోయిన్స్ కూడా కోట్లల్లో రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తున్నారు. కొంతమంది మాత్రం ఎక్కువ రెమ్యునరేషన్స్ తీసుకోకుండా సినిమాలు చేస్తున్నారు.

ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ అవకాశాల కోసం ఈగర్ గా ఎదురు చూస్తున్నారు. అయితే ఇప్పుడు ఓ హీరోయిన్ సినిమా భారీ హిట్ అయినా తనకు రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించింది. ఆ సినిమా వల్ల అందరూ లాభపడ్డారు కానీ తనకు మాత్రం రూపాయి కూడా ఇవ్వలేదు అని తెలిపింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ అవకాశాల కోసం ఈగర్ గా ఎదురు చూస్తున్నారు. అయితే ఇప్పుడు ఓ హీరోయిన్ సినిమా భారీ హిట్ అయినా తనకు రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించింది. ఆ సినిమా వల్ల అందరూ లాభపడ్డారు కానీ తనకు మాత్రం రూపాయి కూడా ఇవ్వలేదు అని తెలిపింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె మరెవరో కాదు నోరా ఫతేహి. బాలీవుడ్ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది నోరా ఫతేహి. నోరా ఫతేహికి దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. స్పెషల్ సాంగ్స్ కు పెట్టింది పేరు ఈ అమ్మడు. నోరా ఫతేహి ఎక్కడ ఉన్నా ఆ వైబ్ నెక్స్ట్ లెవల్ లో ఉంటుంది. ఈ బ్యూటీకి ఫాలోయింగ్ కూడా భారీగా ఉంటుంది. నెట్టింట చాలా యాక్టివ్ గా ఉంటుంది ఈ చిన్నది. ఆమె మరెవరో కాదు నోరా ఫతేహి. బాలీవుడ్ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది నోరా ఫతేహి. నోరా ఫతేహికి దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. స్పెషల్ సాంగ్స్ కు పెట్టింది పేరు ఈ అమ్మడు. నోరా ఫతేహి ఎక్కడ ఉన్నా ఆ వైబ్ నెక్స్ట్ లెవల్ లో ఉంటుంది. ఈ బ్యూటీకి ఫాలోయింగ్ కూడా భారీగా ఉంటుంది. నెట్టింట చాలా యాక్టివ్ గా ఉంటుంది ఈ చిన్నది. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో నోరా ఫతేహి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో, బీ టౌన్ లో వైరల్ గా మారాయి. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కెరీర్ బిగినింగ్ లో జరిగిన చేదు అనుభవాలు పంచుకుంది. స్పెషల్ సాంగ్స్ లో నటించి మెప్పించినప్పటికీ తనకు రూపాయి కూడా ఇవ్వలేదు అని తెలిపింది. అలాగే తనకే తాను చేసిన స్పెషల్ సాంగ్స్ వల్ల సినిమాలు విజయంలోనూ కీలక పాత్ర పోషించాయని తెలిపింది.కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో నోరా ఫతేహి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో, బీ టౌన్ లో వైరల్ గా మారాయి. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కెరీర్ బిగినింగ్ లో జరిగిన చేదు అనుభవాలు పంచుకుంది. స్పెషల్ సాంగ్స్


"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151.